APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 16-11-2024 | సంపుటి : 15 | సంచిక : 132 | పేజీలు : 12 | వెల : 5/-



జర్నలిస్టుల రక్షణ చట్టం దేశవ్యాప్తంగా అమలు చేయాలి 2లో



19న వరంగల్‌కు సీఎం 2లో



# వదిలే ప్రసక్తే లేదు

- సీఎం రేవంత్‌కు మాజీమంత్రి కేటీఆర్ సవాల్
- లగచర్ల కేసులో అరెస్టయిన వారికి పరామర్శ

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేయాలో తమకు తెలుసు. మేం రేవంత్ రెడ్డిని వదిలిపెట్టబోమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. ఈ కేసుకు రాజకీయరంగు పులుముతోందని ఆయన కాంగ్రెస్ పై విమర్శలు చేశారు. సంగారెడ్డి జిల్లా జైలులో లగచర్ల కేసులో అరెస్టయిన వారిని ఆయన పరామర్శించారు. గతంలో రేవంత్ రెడ్డి ఫార్మా కంపెనీ లను విమర్శించిన ఆయన ప్రస్తావిస్తూ ఇప్పుడు ఫార్మా కంపెనీ లకు వేల ఎకరాలను ఎలా కట్టబెడు తున్నారని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి

మిగతా 2వ పేజీలో...

# ఎందుకీ మౌనం!

- కాంగ్రెస్‌లో కొందరు నేతలు మూగనోము
- మంత్రి పదవిపై వ్యామోహమే కారణమా?
- సీఎంకు అండగా నిలవడంలో వెనుకంజ
- ప్రతిపక్ష సవాళ్లను తిప్పికొట్టడంలో విఫలం
- ముఖ్యమంత్రికి తలనొప్పిగా మారిన నేతలు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
రాష్ట్రంలో రాజకీయాలు హాట్‌హాట్‌గా మారుతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావొస్తుంది. ఈ సంవత్సర కాలంలోనే కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ రూపంలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. రేవంత్ సర్కార్ తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలిటిక్స్‌కు దూరంగా ఫాంహౌజ్‌లో ఉన్నా కాంగ్రెస్‌కు మాత్రం బీఆర్ఎస్ నుంచి పెద్ద ప్రతిఘటన ఎదురవుతుందని చెప్పవచ్చు. ముఖ్యంగా ఇటీవల జరుగుతున్న కొన్ని పరిణామాలను పరిశీలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఏ విధంగా టార్గెట్ చేస్తుందో అర్థం అవుతుంది. సంవత్సరం కాకముందే ప్రజల్లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత తెచ్చేలా బీఆర్ఎస్ రకరకాల వ్యూహాలు అమలు చేస్తుంది. అందులో కొన్ని విఫలమవుతున్నా మరికొన్ని మాత్రం ప్రజల్లో ఆలోచనను రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్‌కు ఉద్యోగాల భర్తీ అనేది అతి పెద్ద సవాల్‌గా మారింది. ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని అధికారం లోకి వచ్చింది. రేవంత్ రెడ్డి సీఎం అవగానే ఉద్యోగాల భర్తీ కోసం కార్యాచరణను ప్రకటించింది. కానీ రేవంత్ సర్కార్ తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం నిరుద్యోగులను మాత్రం సంతృప్తి పరచడం లేదు. అంతే కాదు దీనికి తోడు ఇటీవల జీఓ నెం.59 రాష్ట్రంలో పెద్ద దుమారాన్నే రేపింది. గ్రూప్ -1 పరీక్షలను రద్దు చేయాలని నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దీనికి ప్రతిపక్ష పార్టీలు మద్దతు తెలిపాయి. బీఆర్ఎస్ కూడా నిరుద్యోగులకు అండగా నిలవడంతో వారి ఆందోళన తీవ్రతరం అయ్యింది. ఈ అంశం చివరకు కోర్టుకు చేరి ప్రభుత్వం పరీక్ష నిర్వహించడానికి మార్గం సుగమమయ్యింది. ఈ నిరుద్యోగుల అంశం మాత్రం కాంగ్రెస్‌ను తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. ఇక రైతుల సమస్యపై కూడా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. రుణమాఫీని చాలా సీరియస్ గా తీసుకున్న రేవంత్ రెడ్డి అన్న మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ ప్రక్రియ చేపట్టారు. ఐతే దీనిపై బీఆర్ఎస్ తీవ్రంగా ఆక్షేపణ చేపట్టింది. కొందరికి మాత్రమే రుణమాఫీ అయ్యింది. ఇంకా చాలా మంది రైతులకు రుణమాఫీ చేయాల్సిన అవసరం ఉందని. రేవంత్ సర్కార్ రైతులను మోసం చేస్తుందని కాంగ్రెస్‌పై ఎదురుదాడికి దిగింది. దీంతో పాటు

మిగతా 2వ పేజీలో...



# మహారాష్ట్రకు మరోసారి!

- ఎన్నికల ప్రచారానికి వెళ్లనున్న ముఖ్యమంత్రి రేవంత్
- శుక్రవారం రాత్రి లేదా శనివారం పొద్దున పయనం
- గెలుపు కోసం సర్వశక్తులొడ్డుతున్న ఎన్డీయే కూటమి

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి మహారాష్ట్ర వెళ్లనున్నారు. ఇండియా కూటమి ఎన్నికల ప్రచారం కోసం రేవంత్ రెడ్డి మహా రాష్ట్ర వెళుతున్నారు. శుక్రవారం రాత్రి, లేదా శనివారం ఉదయం రేవంత్ రెడ్డి మహా రాష్ట్రకు చేరుకుంటారు. మూడు రోజుల పాటు కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల విజయం కోసం ఎన్నికల ప్రచారం చేస్తారు. ఇప్పటికే

మిగతా 2వ పేజీలో...

# రేవంత్‌కు ఇథనాల్ మంట!

- కెమికల్ ఫ్యాక్టరీపై పోరుకు రైతులు సిద్ధం
- ఎంపీ డీకే అరుణకు స్థానికులు విన్నపాలు
- సర్కారు తీరుపై అరుణ తీవ్రంగా ఆగ్రహం
- పూర్తి డీపీఆర్ పంపాలని కలెక్టర్‌కు ఆదేశం



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
లగచర్ల సంఘటనతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై సర్వత్రా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుండగా తాజాగా అతడి సొంత జిల్లాలో మరో ప్రమాదకర కంపెనీ ఏర్పాటు చేస్తున్నారనే వార్త కలకలం రేపింది. ఇథనాల్ కంపెనీ ఏర్పాటుకు ప్రభుత్వం మొగ్గు చూపుతోందనే వార్తలు రావడంతో స్థానిక పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. కంపెనీని ఎలా అనుమతిస్తారని నిలదీశారు. ఈ సందర్భంగా కంపెనీ ఏర్పాటుపై కలక్టర్‌తో అమీతుమీ తేల్చుకున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రాజోలి మండలం పెద్ద ధన్వాడ, మాన్ దొడ్డి, చిన్న తాంద్రపాడు, వేణిసోంపురం, కేశవరం, తుమ్మిళ్ల, పచర్ల, చిన్న ధన్వాడ, రాజోలి గ్రామాల పరిసరాల్లో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నారనే వార్తలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఏడాది కాలంగా

మిగతా 2వ పేజీలో...

# కాషాయ పార్టీలో కారుచిచ్చు!

- బీఆర్ఎస్‌తో బీజేపీ నేతల్లో చీలికలు
- మూసీ, హైడ్రా విషయాల్లో రెండు గ్రూపులుగా వీడిన కాషాయ నేతలు
- లగచర్ల కేసులోనూ అభిప్రాయ భేదాలు
- కేటీఆర్ ఢిల్లీ పర్యటనతో మరింత ముదిరిన నేతల మధ్య దూరం



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మూసీ పునరుజ్జీవన, హైడ్రా విషయాల్లో బీజేపీ నేతలు రెండుగా చీలిక తెలంగాణ బీజేపీలో కారు పార్టీ చిచ్చు రేపిందా? కేటీఆర్ వ్యవహారం ఆ పార్టీలో నేతల మధ్య చిచ్చు రాజేసిందా? లగచర్ల దాడి కేసులో కేటీఆర్‌ను అరెస్ట్ చేయాలని ఒకరంటే ప్రభుత్వానిదే తప్పని మరొకరు ఎందుకంటున్నారు? ఆ పార్టీ రెండుగా చీలిందనే వాదన ఊపందు కుందా? అవుననే అంటున్నారు కొందరు రాజకీయ నేతలు. అధికారంలో లేనప్పుడు కేంద్రమంత్రుల అపాయింట్‌మెంట్ విపక్షాలకు దొరకడం కాస్త

మిగతా 2వ పేజీలో...



# కేటీఆర్‌తో చింతరెడ్డి భేటీ!

2లో

- రైతుల సమస్యలపై చర్చ
- ధాన్యం బోనస్ పట్ల అసంతృప్తి



# అ'ఘోర' వ్యాఖ్యలు

- చైతన్యపురిలో అఘోరీ అనూహ్యంగా ప్రత్యక్షం
- తనను ఆపేవాడు ఇంకా పుట్టలేదంటూ శివాలు
- ఆలయాలను కాపాడాలంటూ సర్కారుకు సవాల్

2లో

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

- ధాన్యం, పత్తి పంట కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తవద్దు.
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి.
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



**నిర్మల్- నీలగిరివార్త ప్రతినిధి :**
ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బైంసా పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రెవెన్యూ, ఇంజినీరింగ్, మార్కెటింగ్, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పట్టిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిశీలించి, పరిష్కరించాలని అధికారులను సూచించారు. జిల్లాలోని అటవీ, ప్రభుత్వ భూముల

మిగతా 2వ పేజీలో...

# శాంతిభద్రతలకు ప్రత్యేక వ్యూహం

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి
- జిల్లా పరిధిలో 46 సీసీ కెమెరాలకు ప్రారంభోత్సవం



**నీలగిరివార్త - వేములవాడ ప్రతినిధి :**
ఐడిఓసి ఆవరణలో జిల్లా పరిధిలో సిరిసిల్ల వేములవాడ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 46 సీసీ కెమెరాలను వర్చువల్ ద్వారా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. బోయినపల్లి నుండి జిల్లెళ్ల వరకు, రుద్రంగి నుండి వేములవాడ వరకు పైలెట్ ప్రాజెక్టుగా ఈ కెమెరాలను ఏర్పాటు చేశారు. త్వరలో ఎల్లారెడ్డిపేట నుండి గంభీరావుపేట మండలం పెద్దమ్మ చెక్‌పోస్ట్ వరకు కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. కాగా, కెమెరాల ప్రారంభం అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. పలు విప్లవాత్మక

మిగతా 2వ పేజీలో...



# 24న పద్మశాలీల వన భోజనాలు!

- ఖిలా వరంగల్ వాకర్స్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు
- పద్మశాలీ సంఘం సమావేశంలో నిర్ణయం

**వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త :**
ఈ నెల 24న పద్మశాలీల వనభోజనాలు ఏర్పాటు చేసినట్లు సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేంద్ర తెలిపారు. శుక్రవారం వరంగల్ చౌర్‌బౌలి ప్రాంతంలోని పద్మశాలీ కల్యాణ మండపంలో నిర్వహించిన సంఘం సమావేశంలో వనభోజనాలకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సినీ కళాకారుల ప్రదర్శనలు, మార్కండేయ అభిషేకం, ఉసిరి పూజలు, దీపోత్సవం నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. పద్మశాలీలు అధికసంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వడ్నాల నరేంద్ర కోరారు. సమావేశంలో సంఘం పట్టణ గౌరవాధ్యక్షుడు కుసుమ సతీష్, పట్టణ అధ్యక్షుడు డిఎస్ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, రాష్ట్ర పోపా అధ్యక్షుడు సామంతుల శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు బేతి అశోక్, ఉపాధ్యక్షులు బైరి శ్యాంసుందర్, చిప్ప వెంకటేశ్వర్లు, మాచ కుమారస్వామి, నాయకులు గడ్డం భాస్కర్, ధర్మపురి రాజా గోవిందు, బాసాని శ్రీనివాస్, బైరి మురళీకృష్ణ, తాళ్ల సమ్మయ్య, తుమ్మ రమేష్, ఆడెపు వెంకటేశ్వర్లు, చిలువేలు రాజేందర్, కూచన క్రాంతి, నందాల చందర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



# 19న వరంగల్‌కు సీఎం

## ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్లు, సీపీ, కమిషనర్

**వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త :**
ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్యశారదా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం పరిశీలించారు. హెలీకాప్టర్ దిగనున్న ఆర్ట్స్ కళాశాల మైదానంతో పాటు బాలసముద్రంలోని కాళోజీ కళా క్షేత్రం, కాజీపేట ఆర్వోబీని పరిశీలించారు. సీఎం పర్యటన రూట్‌మ్యాప్‌పై చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా చేపట్టాల్సిన బాధ్యతలు, విధులపై తగు నిర్ణయాలు తీసుకున్నారు.

# అ'ఘోర' వ్యాఖ్యలు

- చైతన్యపురిలో అఘోరీ అనూహ్యంగా ప్రత్యక్షం
- తనను ఆపేవాడు ఇంకా పుట్టలేదంటూ శివాలు
- ఆలయాలను కాపాడాలంటూ సర్కారుకు సవాల్



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపుతున్న అఘోరీ మరోసారి షాకింగ్ కామెంట్స్ చేసింది. త్వరలో నడిరోడ్డుపై ఒకరి పురుషాంగాన్ని కొయ్యబోతున్నానంటూ హెచ్చరించింది. కుంభమేళా తర్వాత తన కార్యాచరణ మరింత ఉధృతం చేస్తానని, సీఎం రేవంత్ ప్రభుత్వం తనను ఆపుతుందో చూస్తానని చెప్పింది. గురువారం హైదరాబాద్ చైతన్యపురిలో ప్రత్యక్షమైన అఘోరీ హిందూ దేవాలయాలు, మహిళలు, గోవులపై దాడి చేస్తున్న వారిని శిక్షించకుంటే తాండవం చేసి ఆత్మార్పణ చేసుకుంటానంటూ సంచ లన వ్యాఖ్యలు చేసింది. ఇదిలా ఉంటే అందరం కలిసికట్టుగా సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చింది. ఆడపిల్లలను కాపాడుకుందాం, గోహత్యలను ఆపుదాం. ప్రకృతిని కాపాడాలని నా గురువు చెప్పారు. ఇందుకోసం కూడా నా పోరాటం ఉంటుంది. చాలా మంది అఘోరీలు కూడా ఇందుకోసం రావాలని ప్రయత్నిస్తున్నారు. కుంభమేళా తర్వాత వారందరితో కలిసి పోరాడుతాం. నేను హెచ్చరించిన నాటి నుంచి రాష్ట్రంలో ఆరు దేవాలయాలు ధ్వంసం అయ్యాయి. ఇది అడ్డుకోవడానికి రేవంత్ సర్కార్ ఏం చేయడం లేదు. దమ్ముంటే ఆపండి. ఎవరికోసం ఎదురు చూడ కుండా ఆలయాలను మనం అందరం కలిసి కాపాడుకుందాం! అంటూ భక్తులకు సూచించింది. తనను అపే మగాడు పుట్టలేదు. ఇక ఇటీవల ఆర్టీవీతో మాట్లాడిన అఘోరీ సనాతన ధర్మం జోలికి వస్తే తాను సహించనని చెప్పింది. ఎక్కడ ఆడపిల్లకి అన్యాయం జరిగితే అక్కడ తానుంటానంది. తెలంగాణలో తనను అపే మగాడు ఇంకా పుట్టలేదని, తెలంగాణలో శివ తాండవం జరగబోతుందని తెలిపింది. పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మం కోసం పోరాడుతున్నారని అయితే ఆయన నుంచి తనకు ఎటువంటి సందేశం ఇంకా అందలేదని అఘోరీ చెప్పుకొచ్చింది.

# రేవంత్‌కు ఇథనాల్ మంట!

మొదటిపేజీ తరువాయి..
ఈ పరిశ్రమ ఏర్పాటుపై ఆ గ్రామాల్లో తీవ్ర ఆందోళనలు చెలరేగుతున్నాయి. లగచర్లలో చోటుచేసుకున్న మాదిరి అధికారులపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఫార్మా క్లస్టర్ ఏర్పాటుపై లగచర్ల గ్రామస్తులు, రైతులు దాడి చేసిన సంఘటనతో ఇథనాల్ పరిశ్రమ బాధిత గ్రామస్తులు స్పందించారు. తమ ప్రాంతంలో ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఇథనాల్ పరిశ్రమ బాధితులు బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను కలిశారు. గద్వాలలోని ఆమె నివాసంలో కలిసి ఇథనాల్ భూబాధిత రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. అబివృద్ధి పేరుతో తమ భూములు లాక్కోవాలని చూస్తున్నారని వాపోయారు. ఇథనాల్ పరిశ్రమ వస్తే తమ గ్రామాలకు రేడియేషన్‌తో పాటు ఇతర ప్రమాదకర సమస్యలు వస్తాయని బాధిత గ్రామాల రైతులు వాపోయారు. రైతుల బాధలు విన్న ఎంపీ డీకే అరుణ వెంటనే జిల్లాకలక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఇథనాల్ పరిశ్రమ కు కేంద్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందనే వస్తుందనే ఆరోపణలు రావడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇథనాల్ పరిశ్రమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పెట్టకుండానే కేంద్రం అనుమతి ఇస్తదా?అని ప్రశ్నించారు. వ్యవసాయ భూముల్లో పరిశ్రమలు పెట్టాలని ఎవరూ అనుమతించరని స్పష్టం చేశారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుపై పూర్తిస్థాయి డీపీఆర్ పంపాలని కలక్టర్‌ను ఎంపీ అరుణ కోరారు. బాధితులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించకుండా ఇథనాల్ పరిశ్రమ పనులు మొదలు పెట్టొద్దని అల్టిమేటం జారీ చేశారు.

# కాషాయ పార్టీలో కారుచిచ్చు!

మొదటిపేజీ తరువాయి..
కష్టంగానే ఉంటుంది. కాకపోతే ఆ పార్టీలో ఎవరో ఒకరుంటే మరింత ఈజీగా కేంద్రమంత్రులను కలిసే అవకాశం ఉంటుంది. రీసెంట్‌గా కేటీఆర్ ఢిల్లీకి వెళ్లారు. ఆయన ఢిల్లీకి వెళ్లిన వెంటనే కేంద్ర మంత్రితో సమావేశం కావడం, ఆపై సాయంత్రానికి మీడియా ముందుకు రావడం, రాత్రి వేళ బీజేపీ అగ్రనేతలను కలవడం చకచకా జరిగిపోయింది. ఈ పరిణామాలు వెనుక బీజేపీ ఎంపీ ఒకరున్నారని, ఆయన సహకారంతో ఇదంతా జరిగిందని అంటున్నారు. ఢిల్లీకి కేటీఆర్ వెళ్లగానే నేరుగా ఆ ఎంపీతో కాసేపు మంతనాలు జరిపారని అంటున్నారు. కేంద్రమంత్రి ఆఫీసులో ఆయనతో ఫోటోలు కూడా దిగారట. గతంలో కేసీఆర్ స్వయంగా ఆయన్ని బీజేపీలోకి పంపారనే వాదనలూ లేకపోలేదు. జరుగుతున్న పరిణామాలను గమనించిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు, ఈ రెండు పార్టీల మధ్య చీకటి ఒప్పందం జరిగిందని, ఈ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శలు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికల నుంచి తాము ఇదే చెబుతున్నామని, చివరకు అదే నిజమైందని అంటున్నారు. లేటెస్ట్‌గా లగచర్ల దాడి కేసులో కూడా తెలంగాణ బీజేపీ నేతలు రెండుగా చీలిపోయినట్టు కనిపిస్తోంది. ఈ ఘటనలో కేటీఆర్‌ను జైలుకి పంపించాలని ఎంపీ అరవింద్ ప్రస్తావించారు. మరో ఎంపీ ఈటెల మాటలు బీఆర్ఎస్ వత్తాసు పలికేలా ఉన్నాయి. దీంతో తెలంగాణ బీజేపీ రెండువర్గాలు చీలిపోయిందని చర్చ జోరుగా సాగుతోంది.

# జర్నలిస్టుల రక్షణ చట్టం దేశవ్యాప్తంగా అమలుచేయాలి

- ఎన్‌యూజే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని డిమాండ్
- చిన్న పత్రికల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.




**వరంగల్ బ్యూరో - నీలగిరివార్త :**
జర్నలిస్టుల రక్షణ చట్టం దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఎన్‌యూజే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని డిమాండ్ చేశారు. శుక్రవారం యూనియన్ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ తోకల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ పునర్వ్యవస్థీకరణ జరిగింది. యూనియన్ జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ జర్నలిస్టుల రక్షణ కోసం చట్టాన్ని రూపొందించి అమలు పరచాలని అన్నారు. జర్నలిస్టులపై దాడులు, వేధింపులు, తప్పుడు కేసుల నమోదును దృష్టిలో ఉంచుకుని తక్షణమే చట్టం తీసుకురావాలని కోరారు. సమావేశంలో కండికొండ మోహన్ అధ్యక్షుడిగా, అవునూరి కుమారస్వామి జనరల్ సెక్రటరీగా, బత్తుల సత్యం ఎన్నికయ్యారు.

**ప్రధాన డిమాండ్లు..**
సంక్షేమ పథకాలలో యూనియన్ల జోక్యం లేకుండా చూడాలి. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు నేరుగా అమలు చేయాలని, యూనియన్ల జోక్యం లేకుండా వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలను తక్షణమే గుర్తించి, వాటిని ఎమ్పానెల్‌మెంట్‌లో చేర్చాలని కోరారు. మీడియా రంగానికి ప్రత్యేక పాలసీ రూపొందిం చి, జర్నలిస్టుల భద్రత, పత్రికా స్వేచ్ఛకు పూర్తి రక్షణ కల్పించాలన్నారు. మీడియా ఉద్యోగుల సంక్షేమం, జర్నలిస్టుల ఆరోగ్యం, భద్రతకు సం బంధించిన బీమా, పెన్షన్, ఇతర ఆర్థిక సహాయ కార్యక్రమాలను విస్తరించాలని సూచించారు.

**జిల్లా కార్యవర్గం**
అధ్యక్షుడిగా కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శిగా అవునూరి కుమార్, కోశాధికారి బత్తుల సత్యం, ఉపాధ్యక్షులుగా లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, నగపూరి నాగరాజు, సహాయ కార్యదర్శులుగా ఈద శ్రీనాథ్, వల్లేపు భాగ్యరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పంచకం నర్సయ్య, అడుప అశోక్, నీరూటి శ్రీహరి, వలిశెట్టి మురళి, నాగపూరి అవినాష్, కార్యవర్గ సభ్యులుగా గోనె కమలాకర్, సుంకరి కళ్యాణ్, మంతెన సురేష్ ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శిగా రావుల నరేష్‌ను ఎన్నుకోవటం జరిగింది.

# పరీక్ష సమయం కంటే ముందే రావాలి

**గ్రూప్-3 అభ్యర్థులకు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచన**



**ఖమ్మం, నీలగిరివార్త బ్యూరో:**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు రెండు సెషన్లు, 18న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 27,984 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్‌లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, ఆ తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు. హాల్ టికెట్‌లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్‌కు అప్పగించాలని అన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందుగా వెళ్లి చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జువెలరీ (మంగళసూత్రం, గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి), ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని అన్నారు.
బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. మోడల్ ఓఎంఆర్ షీట్లను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలని, ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని, నిబంధనలు పాటిస్తూ, సజావు పరీక్షల నిర్వహణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎందుకీ మౌనం!

మొదటిపేజీ తరువాయి..
పలు జిల్లాల్లో రైతులతో కలిసి ఆందోళనకు దిగింది. వీటితో పాటు మరో కీలక అంశం హైడ్రాపై కూడా బీఆర్ఎస్ కాంగ్రెస్ తీరుపై విరుచుకు పడింది. హైడ్రా విషయంలోనే బీఆర్ఎస్ కాంగ్రెస్‌ను కార్నర్ చేసింది.

**తాజాగా లగచర్ల ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం**
తాజాగా లగచర్ల ఘటనతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిం ది. ఫార్మాసిటీ కోసం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ఏకంగా జిల్లా కలెక్టర్ పై దాడి జరగడం అందరినీ విస్మయానికి గురి చేసింది. ఈ అంశంలో కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ యుద్ధం కొనసాగుతుంది. ఇవే కాకుండా కాంగ్రెస్ తీసుకుంటున్న అనేక నిర్ణయాలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ప్రజల్లో కాంగ్రెస్ సర్కార్ పై వ్యతిరేకత వచ్చేలా బీఆర్ఎస్ ఏ అవకాశం వచ్చినా వదులుకోవడం లేదు. ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ లో మాత్రం కొందరు నేతల తీరు మాత్రం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. బీఆర్ఎస్, ఒక వైపు సొంత ప్రభుత్వం పార్టీపై తీవ్ర స్థాయిలో ఫైర్ అవుతుంటే కాంగ్రెస్ లోని కొందరు సీనియర్లు మాత్రం కనీసం స్పందించడం లేదన్న విశయం చర్చనీయాంశం అయింది. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్,హరీష్ రావు మాత్రం ప్రభుత్వంపై ఒంటి కాలు మీద లేస్తుంటే కాంగ్రెస్ సీనియర్లు మాత్రం తమకేమీ పట్టనట్లు ఉంటున్నారనే టాక్ కాంగ్రెస్ లోనే వినిపిస్తుంది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన నేతలు సైతం ఇప్పుడు నోరు తెరవడం లేదట. అలాంటి నేతల్లో ముఖ్యంగా వినిపిస్తున్న పేర్లలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీనియర్ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి,దానం నాగేందర్, మల్ రెడ్డి రంగారెడ్డి లాంటి నేతలు ఉన్నారు. ఇందులో మెజార్టీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా ఉన్నవారే కావడం విశేషం. ప్రభుత్వంపై ప్రతిపక్షం ఇంతలా ఎదురు దాడికి దిగుతుంటే ప్రభుత్వానికి , సీఎం రేవంత్ రెడ్డికి అండగా ఉండాల్సిన నేతలు ఎందుకు మౌనంగా ఉంటున్నారని సొంత పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అసలు ఈ నేతల మౌనం వెనుక ఉన్న మర్మం ఏంటా అని కాంగ్రెస్ లోనే పెద్దఎత్తున చర్చ జరుగుతుంది మంత్రి పదవివస్తే తప్ప తమ నేతలు ఆక్టివ్ అయ్యే అవకాశం లేదని నేతల అనచరగణం అంటోంది. కాగా ఈ నేతల మౌనంపై ఆ నేతల అచరగణాన్ని అడిగితే వాళ్ల నుంచి వస్తున్న సమాధానం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. తమ నేతలు ఆ పదవిపై పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నారని కానీ అధిష్టానం మాత్రం ఎటూ తేల్చడం లేదనే తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని చెబుతున్నారు. నెలల తరబడి మంత్రి పదవిపై ఆశలు పెట్టుకుంటే వారి ఆశలను అధిష్టానం అడియాశలు చేస్తుందని వారు చెప్పుకొస్తున్నారు. మరోవైపు మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ అధిష్టానం ఎటూ తేల్చుకోలేక పోతుంది. గత నాలుగైదు నెలలుగా త్వరలో మంత్రి వర్గ విస్తరణ ఉంటుందనే ప్రచారం తప్పా విస్తరణ అయ్యింది లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన ప్రతి సారీ మంత్రి వర్గ విస్తరణపై ఆశలు పెట్టుకున్న వారిలో ఎక్కడో ఏదో మూలన ఆశ కానీ వారు ఆశలు మాత్రం నెరవేరడం లేదు. ప్రస్తుతం కాంగ్రెస్ అధిష్టానం మహారాష్ట్ర ఎన్నికలపై దృష్టి పెట్టింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో మంత్రివర్గ విస్తరణ చేయడం అనుమానమే అని కాంగ్రెస్ నేతలే అంటున్నారు. మంత్రివర్గ విస్తరణ అయ్యేంత వరకూ ఈ నేతలు మౌనవ్రతం వీడలే లేరు. అదే సమయం లో కాంగ్రెస్ పై మాత్రం రోజురోజుకు బీఆర్ఎస్ అటాక్ మాత్రం పెంచుతుంది. ఇలాంటి సమయంలో సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిపక్షాల నుంచి ఎదురవుతున్న సవాళ్లు ఒక వైపు ఉంటే స్వపక్షంలోని నేతల అసంతృప్తి పెద్ద తలనొప్పిగా మారింది. మరి సీఎం రేవంత్ రెడ్డి ఈ అసంతృప్త నేతలను ఎలా బుజ్జగిస్తారు? ఆ నేతలు మళ్లీ మునుపటిలా ఎప్పుడు యాక్టివ్ అవుతారనేది విశయం తేలాలంటే మాత్రం మంత్రివర్గ విస్తరణ జరిగితే తప్ప సాధ్యం కాదన్న నేపథ్యంలో ఏ సంగతి తేలుతుందన్న చర్చ మధ్య మరి కొన్నాళ్లు వేచి చూడక తప్పదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు


మొదటిపేజీ తరువాయి..
సర్వేను చేపట్టి, హద్దులను గుర్తించి, సంరక్షించాలని తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సర్వే నిర్వహించిన వివరాలను రికార్డు రూపంలో సమర్పించాలన్నారు. వరి ధాన్యం, పత్తి పంట కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతులు నష్టపోకుండా పంటల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సేకరించిన వరి ధాన్యం, పత్తి పంట, రైతుల ఖాతాల్లో జమ చేసిన డబ్బులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంటలను అమ్మిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను తప్పకుండా కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. సన్న వడ్లపై క్వింటానుకు 500 రూపాయల బోనస్ ను అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్ముకోవాలని, రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు జిల్లాలో పంపిణీ చేసిన రెండు పడక గదుల ఇండ్లు, పంపిణీకి సిద్ధంగా ఉన్న ఇండ్లుకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సంబంధించి నిర్వహణ తీరును అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో నిర్వహించిన సర్వేకు సంబంధించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని జనాభా, కుటుంబాలు, ఎన్యుమరేషన్ బ్లాకులు, సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లకు సంబంధించి వివరాలు అధికారులు మంత్రికి వివరించారు. సర్వే లక్ష్యాలను ప్రజలకు అర్థమయ్యేటట్లు వివరించి సర్వేలో భాగస్వాములను చేయాలని సూచించారు. అనంతరం బైంసా పట్టణం సమీపంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన వారికి ఇండ్లను అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భైంసా పట్టణంలోని జిన్నింగ్ మిల్ ని సందర్శించి, పంటను అమ్ముకునేందుకు వచ్చిన రైతులు నష్టపోకుండా పంట నాణ్యత, తేమశాతానికి సంబంధించి వివరాలను తెలిపి అధిక లాభాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి శ్రీనివాస్, డిఎస్ఓ కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు అశోక్ కుమార్, తహసిల్దార్ ప్రవీణ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్‌తో చింతరెడ్డి భేటీ!

- రైతుల సమస్యలపై చర్చ
- ధాన్యం బోనస్ పట్ల అసంతృప్తి

**హైదరాబాద్, నీలగిరివార్త :**
నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు, మిర్యాలగూడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం బీఆర్ఎస్ ఉపనేత కేటీఆర్‌ను తెలంగాణ భవన్‌లో శుక్రవారం కలుసుకున్నారు. రైతుల సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా ధాన్యం బోనస్ చెల్లింపుల్లో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని చింతరెడ్డి కేటీఆర్‌కు వివరించారు. సన్నరకం ధాన్యానికే రూ. 500 బోనస్ ఇస్తున్నారని, అదికూడా కొనుగోలు కేంద్రాల్లో అమ్మినవారికే ఇస్తున్నారని తెలిపారు. రైస్ మిల్లర్లకు అమ్మినవారికి బోనస్ వర్తించడం లేదని, దీంతో రైతులు నష్టపోవాల్సి వస్తోందని కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. అన్ని రకాల ధాన్యానికి బోనస్ చెల్లించడంతోపాటు మిల్లర్లకు విక్రయించిన ధాన్యానికి సైతం బోనస్ వర్తించేలా సర్కారుపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని కేటీఆర్‌కు గుర్తు చేశారు.



# మహారాష్ట్రకు మంత్రి కోమటిరెడ్డి, మరికొందరు!

**జహీరాబాద్ - నీలగిరివార్త :**
మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర హోం శాఖ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుశీల్ కుమార్ షిండే, ప్రీనితి షిండేలతో కలిసి తెలంగాణ రాష్ట్ర రోడ్లు- భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి, తెలంగాణ సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి షోలాపూర్ సిటీ సెంట్రల్ భారత జాతీయ కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి చేతన్ పండిట్ నరోటేకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జహీరాబాద్ సిడిసి చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# వదిలే ప్రసక్తే లేదు

మొదటిపేజీ తరువాయి..
సోదరుడు తిరుపతి రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. కొడంగల్ కు తిరుపతి రెడ్డి రారాజు అని ఆయన విమర్శలు చేశారు. అధికారులపై దాడి చేసిన వారిలో కాంగ్రెస్ కు చెందిన వారిని వదిలేశారని కేటీఆర్ ఆరోపించారు. రమేశ్, నర్సింహులు, రాములు నాయక్ లను కేసు నుండి తప్పించారని ఆయన చెప్పారు. బీఆర్ఎస్ కు చెందిన వారి పేర్లే ఈ కేసులో పెట్టారన్నా రు. ఈ దాడిలో బీఆర్ఎస్ వాళ్లే చేశారని చెప్పేందుకే ఇలా చేశారని ఆయన ఆరోపించారు. కులగణనలో పాల్గొన్న వ్యక్తిని కూడా అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన ఆరోపించారు. వనపర్తి జిల్లాలో ఐటీఐ చదువు కుంటున్న విద్యార్థి కూడా ఈ కేసులో అరెస్ట్ చేశారని ఆయన అన్నారు. ఈ కేసులో అరెస్టైన వారికి న్యాయ సహాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మహారాష్ట్రకు మరోసారి!

మొదటిపేజీ తరువాయి..
పలు ధఫాలుగా రేవంత్‌రెడ్డి మహారాష్ట్ర ఎన్నికలలో ప్రచారం సాగిం చారు. శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రేకు మద్దతుగా రేవంత్ రెడ్డి బుధవారం ముంబై లోని వర్లీలో రోడ్‌షో నిర్వహించారు. ఈ నెల 20న జరిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, విపక్ష మహా వికాస్ అఘాడీ కూటముల మధ్య హోరాహోరీ పోరుసాగుతోంది. ఈ నేపథ్యంలో గెలుపు కోసం సర్వశక్తులొడ్డుతున్న అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమిలు ప్రచారాన్ని ఉధృతం చేశాయి.

# శాంతిభద్రతలకు ప్రత్యేక వ్యూహం

మొదటిపేజీ తరువాయి..
నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, ప్రజలు స్వచ్ఛంధంగా ముందుకు రావాలని కోరారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా విజిబుల్ పోలీసింగ్ విలేజ్ పోలీస్ అధికారి వ్యవస్థ పకడ్బందీగా అమలు చేస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని మంత్రి అభినందిం చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLICATIONS Plot.no.108 shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/01957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 16-11-2024





## శాఖ గ్రంథాలయం దోర్నాల నందు 57వ జాతీయ గ్రంథాల వారోత్సవాలు




పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 15.

శాఖ గ్రంధాలయం దోర్నాల నందు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడమైనది. ఈ పుస్తక ప్రదర్శనలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.కార్యక్రమంలో హెచ్. మస్తాన్ నాయక్, ( పి.డి ), ఎం. గోపిరెడ్డి పాల్గొని పుస్తకముల యొక్క ప్రాముఖ్యత ను గురించి వివరించారు. జూనియర్ విద్యార్థి,విద్యార్థులకు వివేకానందుని జీవిత చరిత్ర, సీనియర్ విద్యార్థిని విద్యార్థులకు, గౌతమ బుద్ధుని గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఎం. గోపిరెడ్డి ఉపాధ్యాయుడు పి.చందు ఉపాధ్యాయుడుల పర్యవేక్షణలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని గంధ పాలకుడు. దొండపాటి వెంకటసుబ్బారెడ్డి అన్నారు.

## 15 కోటర్ బాటిల్ స్వాధీనం: ఎస్సై మహేష్




పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 15.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల్లోని శ్రీశైలం రోడ్డులో సంగటి అమ్మే భూమని. మల్లేశ్వరి వద్ద నుండి15 క్వాటర్ బాటిల్లు స్వాధీనం చేసుకొని,ఆమెను అదుపులోకి తీసుకోవడం జరిగిందని, ఎస్ ఐ వి. మహేష్ శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ వి.మహేష్ మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక చర్యలకు పాలు పడినట్లయితే పోలీసులకు సమాచారం తెలపాలని ప్రజలను కోరారు. అక్రమంగా మధ్యము అమ్మిన,నాటు సారా తయారుచేసిన.వారి పైన కఠి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ.వి. మహేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ధర్తీ అభా భగవాన్ బిర్సా ముండా 150వ ఘనంగా జయంతి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 15.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ధర్తి అభా భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ హాజరయ్యారు. పెద్ద దోర్నాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం గిరిజన స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు. ఐ సి డి ఎస్ ప్రాజెక్టు పౌష్టికాహార స్టాల్స్ ను, వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపును, గిరిజన సహకార సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్స్ లోని గిరిజన తేనె, సుగంధ షరబత్ బాటిల్స్ ను, అలోవేరా సబ్బులను, ప్రధానమంత్రి ఉచిత గ్యాస్ స్టాల్ ను స్వయంగాపరిశీలించారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఐటీడీఏ పీవో, తాసిల్దార్, ఎంపీడీవో నాసర్ రెడ్డి, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో ఎన్నికల ప్రచార రంగంలోకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు




జహీరాబాద్ నీలగిరి వార్త 15:

మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర హెూంశాఖ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుశీల్ కుమార్ షిండే, ప్రీనితి షిండేలతో కలిసి తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి షోలాపూర్ సిటీ సెంట్రల్ భారత జాతీయ కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి చేతన్ పండిట్ నరోటేకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జహీరాబాద్ సిడిసి చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డబ్ల్యూఎస్ నిధుల ద్వారా బోరు చేసి త్రాగునీటి సమస్యను పరిష్కరించండి

### డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధించాలని మార్కాపురం సబ్ కలెక్టర్ సహజిత్ వెంకట త్రివినాగ్ అధికారులను ఆదేశించారు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 15.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, తిమ్మాపురం గ్రామం సమీపంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొ నీ మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రీవి నాగ్ తిరుగు ప్రయాణమై మార్కాపురం బయలుదేరి వెళుతున్న క్రమంలో పెద్ద దోర్నాల లోని కుమ్మరి కాలనీకి చెందిన గ్రామస్తులు పెద్ద దోర్నాల మురుగు నీరు అంతా తమ ఇళ్ళ వైపు కాలువలో వెళ్లడంతో దుర్గంధం ఎద జల్లుతూ, దోమలతో, జ్వరాలు వ్యాపించి, మలే




రియా, డెంగ్యూ, టైఫాయిడ్, తదితర వ్యాధులతో చిన్న పిల్లలతో అనేక ఇబ్బందులు, ఎదుర్కొంటున్నామని సబ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. త్రాగునీటి సమస్య అధికంగా ఉందని, కావున దేవుని మాన్యములో బోర్ వేయించి త్రాగునీరు అందించాలని సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ దృష్టికి తీసుకొని రావ డంతో వెంటనే స్పందించి సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట




త్రివినాగ్ పెద్ద దోర్నాల మేజర్ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరావును వెంటనే పిలిపించి, మాట్లాడిఆర్డబ్ల్యూఎస్ నిధుల ద్వారా బోరు ను వేసి,త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఐ టి డి ఏ పి ఓ, తాసిల్దార్, ఎంపీడీవో నాసర్ రెడ్డి, ఆర్ ఐ ప్రసాద్, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి ప్రిన్సిపాల్‌కు అధికారులు వత్తాసు పలకడం సిగ్గు చేటు : యుఎస్ఎఫ్ఐ

### కేజీబీసీ రాష్ట్ర కార్యదర్శి దేవనంద రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (14 నవంబర్)

ఎమ్మిగనూరు పట్టణంలో విద్యార్థుల ఆకలి కేక లకు కారణ మైన ప్రిన్సిపాల్ కనీసం రెండు నెలలు గడవకముందే తిరిగి ఇక్కడే పోస్టింగ్ ఇవ్వడం సిగ్గుచేటుని తక్షణమే ప్రిన్సిపాల్ ను టెర్మినేట్ చేయాలని డిమాండ్ చేశారు అనంతరం కస్తూరిబా పాఠశాలల రాష్ట్ర కార్యదర్శి దేవానంద రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంను ఉద్దేశించి యుఎస్ ఎఫ్ఐ రాష్ట్ర కన్వీనర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ అవి నీతి ఆరోపణలు ఎదుర్కొంటూ విద్యార్థుల కడుపు మార్చి సొమ్ము చేసుకున్న కవిత తిరిగి అక్కడే పోస్టింగ్ ఇవ్వడం అవి నీతిని ప్రోత్సహించడమేనని కావున ఎస్.ఓ కవిత విధుల నుం డి తొలగించాలని కేజీబీవీ పాఠశాలలో గత పది సంవత్స రాల నుండి విధులు నిర్వహిస్తున్నటువంటి ఎస్ ఓ కవిత అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వం నుండి వచ్చిన సొమ్మును కాజేస్తూ విద్యార్థుల కడుపులు కొట్టి అవినీతి కి పాల్పడిందని గత మూడు నెలల క్రితం విద్యార్థుల ఆకలికేక




లతో విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. దీనికి జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారులను కమిటీ వేసి స్వయంగా విద్యా ర్థులతో మాట్లాడగా విద్యార్థులు అధికారులతో బోరున విలపి స్తూ ప్రతిరోజు అరకడుపుతో మాకు ఆహారం అందిస్తున్నారని భోజనం సరిపోవడం లేదని విద్యార్థులు మాకు కనీస సౌక ర్యాలు ఎస్ ఓ కవిత కల్పించడం లేదని విద్యాశాఖ అధి కారుల ముందు మరియు పాత్రికేయుల ముందు బోరున ఏడుస్తూ విన్నవించుకోవడం జరిగింది , అయితే ఎస్ ఓ అవి నీతిని స్వయంగా జిల్లా కలెక్టర్ తెలియజేశారు జిల్లా కలెక్టర్ గత ఆగస్టు 14 తారీకున ఎస్ఓ కవిత పూర్తిగా విధుల నుండి తొలగిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీచేసి విధుల నుండి పూర్తిగా తొలగించడం జరిగింది అయితే ఎస్ ఓ కవిత నేను కోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చుకున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు మాట్లాడుకుని తిరిగి అక్కడే పోస్టింగ్ తెచ్చుకున్నారని ఈమెకు అక్కడే పోస్టింగ్ ఇవ్వడం వల్ల విద్యార్థులపై వంట ఏజెన్సీ లపై కక్ష సాధింపు చేస్తూ అవినీతికి పాల్పడుతుందని కావున తక్షణమే సో కవిత గారిని విధుల నుండి తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో స్టేట్ సమగ్ర శిక్ష కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కార్యదర్శి జాన్ బాబు, రవి ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి చెంచు గిరిజన సమస్యలు పరిష్కరిష్కరిస్తాం

### - సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 15.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, తిమ్మాపురం గ్రామం సమీపంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో సమా వేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ పా ల్గొన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా, అనుబంధ. కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు వై ఆశీర్వాదం సబ్ కలెక్టర్ వినత పత్రాన్ని సమర్పించారు. దోర్నాల మండలం లో ఉన్న చిన్నారుట్ల, ఎర్ర గురవ, బంధం బావి, మరికొన్ని చెంచు గిరిజన గ్రామాలకు మంచినీ టి సమస్య ఉన్నదని, పడిపోయిన ఇళ్లలో నివాసం ఉ ంటున్నారని, ఎప్పుడు కూలిపోతాయో అని చెంచులు భయ భ్రాంతులతో ఉన్నారని వినత పత్రంలో పేర్కొన్నారు. కొంత మంది చెంచు గిరిజనులకు ఇల్లు లేక ఇబ్బందులు పడుతు



న్నారని, ఆటవి హక్కుల చట్టం కింద, ప్రభుత్వ పొలాలు ఇచ్చిన ప్పటికీ కొంతమందికి భూమి పట్టాలు రాలేదని, ఆధార్ కార్డు, బయోమెట్రిక్ ఈ కేవైసీ పడకపోవడంతో, ప్రభుత్వ రేషన్ బియ్యం కొంతమందికి అందడం లేదని వాపోయారు. రేషన్ కార్డులు, ఆధార్ కార్డు లసమస్య ఉందని, కొన్ని గిరిజన కూడా లో వీరేట్ లైట్లు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, చీకట్లో ఉంటున్నామని సబ్ కలెక్టర్ విన్నవించుకున్నారు. గిరిజన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గిరిజన సంక్షేమ హాస్టల్లో ఉ ద్యోగాలు కావాలని వినత పత్రం ద్వారా అడిగారు. ఇంజక్షన్, మెడిసిన్ కొలత లేకుండా, ఆరోగ్యాలు కాపాడాలని సబ్ కలెక్టర్ ను కోరారు. స్పందించిన సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగే గిరిజన గ్రామాలలో మంచినీటి వసతులు వెంటనే పరిష్కారానికి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి గిరిజన సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం నాయకులు కుడుముల వెంకటేశం, పి కిరణ్, దాసరి అంకన్న, దాసరి వీరయ్య, గురవయ్య తదితరులు గిరిజనులు పాల్గొన్నారు.

## శివాలయంలో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు

### టిడిపి నాయకులు మల్లికార్జున్ రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి దీపాలను వెలిగించారు.



పెద్దదోర్నాల నీలగిరి వార్త, నవంబర్ 15.

మండల కేంద్రమైన పెద్దదోర్నాలోని చెన్న మల్లేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం తెల్లవారుజాము నుండి మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి, కోటి దీపోత్సవందీపాలను వెలిగించారు. ఓం నమః శివాయ అంటూ పంచాక్షరి మంత్రాన్ని పఠించారు. శివాలయంలో స్వామి దర్శనం కోసం మహిళలు అధిక సంఖ్యలో బారులు తీరారు. దోర్నాలోని నటరాజ్ కూడలిలో శ్రీశైలానికి ముఖ ద్వారముగా పిలవబడే, దిగువ శ్రీశైలం గా పేరుందిన దోర్నాల ముఖ ద్వారము నట్లా సెంటర్లో శివపార్వతుల చిత్రపటాలకు దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి లఆధ్వర్యంలో పూలమాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మట్టి ప్రమిదలో ఒత్తులు వేసి దీపాలను వెలిగించిఅలంకరించారు. ఓం నమశివాయ అంటూ పంచాక్షరి మంత్రాన్ని పఠించారు. ఈ





కార్యక్రమంలోమహిళలు, పులుసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం

**లీలా గ్రూప్ అధినేత డాక్టర్ మోహన్ నాయక్**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 15:





మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని చాకలి విజయ్,మూగ పవన్ కళ్యాణ్ లు ఆర్థికపరమైన ఇబ్బందుల తోగత వారంలో చనిపోవడం జరిగింది,ఈ విషయాన్ని తెలుసుకున్న లీలా గ్రూప్ అధినేత డాక్టర్ మోహన్ నాయక్ తక్షణమే స్పందించి తనవం తుగా ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయల చొప్పున 2 కుటుంబాలకు 10000 రూపాయల ఆర్థిక సాయం, బియ్యంతో సహా వారి కుటుంబాలకు ఇచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడం, ధైర్యం చెప్పడం జరిగింది. చాకలి విజయ్ కుటుం బానికి 25 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా నిరుపేదలకు పార్టీలకు అతీతంగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని డా.మోహన్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నోముల శ్రీకాంత్ ముదిరాజ్,సురేష్ నాయక్,గ్రామ ముదిరాజ్ సంఘ ఉప అధ్యక్షులు మూగ లక్ష్మయ్య,మాజీ వార్డ్ సభ్యులు,టైలర్ కృష్ణ, శ్రవణ్, మెదక్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నారాయణ, స్వరూప,పి.వెంకటేష్ గుప్తా,శంకర్,శ్రీను, నరేష్, పోచయ్య, అశోక్,సిద్దయ్య,

# ప్రభుత్వ పథకాలను అమలు పరచాలని తెలిపిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం ధర్తీ ఆబ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గిరిజన గౌరవ దినోత్సవ సమ రోహం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని 100 జిల్లాల గిరిజనులను ఉద్దేశించి మాట్లాడిన సందేశాన్ని దృశ్యమాలిక ద్వారా అధికారులు, గిరిజన ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. గిరిజన ప్రజలకు మెరుగైన వరుసతుల కల్పనకు దర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. దేశవ్యాప్తంగా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద జిల్లాలో మొదటి దశగా ఎంపికైన 31 ఆవాసాలను అభివృద్ధి పర్చే దిశగా అధికారులు ప్రాధాన్య తపరంగా పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో జీవనోపాధి, త్రాగునీరు, వైద్య సౌకర్యంతో నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా బాలికల నృత్య ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ స్పెషల్ అధికారి ఫణి కుమారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ వెంకటరమణ, ఆర్ అండ్ బి శ్రీధర్ రెడ్డి, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంక్షేమ అధికారులు, వివిధ గ్రామాల గిరిజన ఆశ్రమ పాఠశాల బాలికలు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

# లగచర్లలో జరిగిన సంఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**అక్రమంగా రైతుల పైన పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేయాలి**

**ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేందర్, మల్లేష్**

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి





లగచర్ల సంఘటనను ఖండిస్తూ ఈ సందర్భంగా ఏఐకేఎం ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై మహేందర్, బి మల్లేష్ మాట్లాడుతూ గత ఆరు ఏడు నెలలుగా ఫార్మా కంపెనీకి మా భూములు ఇవ్వమని చెప్తూ దఫ దఫాలుగా అక్కడున్న రైతులు శాంతియుత ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ప్రభుత్వం వారి అభ్యంతరాలనం వినకుండా రైతులను భయభ్రాంతులకు గురి చేసి అక్రమంగా భూములు లాక్కోవాలని చూస్తుంది. ఈ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజా సంక్షేమం కు దోహదపడకుండా కార్పోరేట్ శక్తులకు పని చేసే విధంగా వ్యవహరిస్తుంది. నిరుపేద రైతులు సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములు కాకుండా అదే కొడంగల్ ప్రాంతంలో వేల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ భూములను విడిపించి అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించండి కానీ నిరుపేదల భూముల జోలికి వెళ్లడం సరైన పద్ధతి కాదని అన్నారు. రైతుల పైన పెట్టినటువంటి కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలి. ఫార్మా కంపెనీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బిర్సా ముండా150వ జయంతి వేడుకలు

**మెదక్ ఎంపీ రఘునందన్ రావు,కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 14:







మెదక్ కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ధర్తి ఆబా భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జన్ జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధర్తి ఆబ జన గ్రామ ఉత్కర్ష్ అభియాన్ సంకల్పం నుండి సత్వర ఆచరణ దిశగా రూ.6,900 కోట్ల పథకాల శుభారంభం ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది.కేంద్ర ప్రభుత్వం 70 శాతం నిధుల తోను,రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధులతో దేశంలోని 26 రాష్ట్రాలు,4 కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్న 700 పైగా గిరిజన తెగల ప్రజల అభివృద్ధి కి మౌలిక సదుపాయాల కల్పన వసతులు చేపట్టాలని 79 వేల 156 కోట్లతో 63 వేల 843 గ్రామాల్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లాలో 10 మండలాలయిన నర్సాపూర్, హవేలీ ఘన్పూర్,రామాయం పేట,కౌడిపల్లి, నర్సాపూర్, పాపన్నపేట్,టేక్మాల్,రేగోడు, మాసాయిపేట,శంకరంపేట (ఆర్) లను ఎంపిక చేశారు.ఆయా మండలాలలో మౌలిక వసతుల కల్పన కోసం గ్రామాలలో ఎంపిక చేసిన పనులకు నిధుల మంజూరి కోసం ప్రతిపాదనలు పంపించవలసి ఉంటుంది.ఈ సందర్భంగా ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్,సంబంధిత గిరిజన సంక్షేమ అధికారులతో కలిసి బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం, గిరిజన బిడ్డల అభ్యున్నతి,ఆదివాసి హక్కుల కోసం సముచిత లక్ష్యం దిశగా పోరాడిన గొప్ప మహానీ యుడు బిర్సా ముండా అని అన్నారు.నేటి బాలురే రేపటి పౌరులు మీ తెగల భవిష్యత్తు బాగుండాలంటే విద్యార్థులకు బిర్సా ముండా చరిత్రను తెలియజేయాలన్నా రు.మీ తాండాలో భారత ప్రభుత్వం మీ తెగల సంక్షేమం కోసం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామ స్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు.ఒక దీపం ఇంకొక దీపాన్ని వెలిగించిన విధంగా ఒక గిరిజన బిడ్డలకు చైతన్య%శీ% వచ్చిన ఒకరికి సంక్షేమ పథకం అందిన వారి నుంచి గ్రామస్థాయిలో అభివృద్ధి పథకాలు విస్తరిస్తా యన్నారు.ఆంగ్లేయలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో భారత సంగ్రామ చరిత్రలో బిర్సా ముండా గారి పేరు లేకుండా చరిత్ర రాయలేని గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఆదివాసుల స్థితిగతులను మెరుగు పరచడానికి వివిధ పథకాలను ప్రారంభిస్తున్నారని తెలిపారు.దీనిలో భాగంగా ఆదివాసి గూడాలలో తాండాలలో మౌలిక వసతులు కల్పన విద్యార్థుల విద్య కొరకు1000 ఆశ్రమ గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గిరిజన జాతి ఆత్మగౌరవం ఇనుమడింప జేసిన చైతన్య దీప్తి ఆశా జ్యోతి ధర్తి ఆబా భగవాన్ బిర్సా ముండా అన్నారు.బ్రిటిష్ వారి ప్రాబల్యం ఉన్నప్పుడే విల్లంబులచే చిన్న కుగ్రామం నుండి వ్యతిరేకంగా పోరాడిన మహానీయుడన్నారు. విద్యా,వైద్యం,ఉపాధి, వ్యవసాయం అనే అంశాలలో ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకొని అన్ని శాఖల సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో గిరిజనులు ఉపయోగించుకునే విధంగా అవగాహన చేయడం దరఖాస్తులు స్వీకరించడానికి గిరిజనులకు గ్రామస్థాయిలో ప్రోత్సహించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించు కోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న పథకాలు1. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ)లో 20 లక్షల పక్కా గృహాలు

2.ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన లో 25 వేల కిలోమీటర్ల పొడవైన రహదారులు 3.జల్ జీవన్ మిషన్ లో 29,462 గ్రామాలు 4.గృహ విద్యుత్ ఆఫ్ గ్రిడ్ సౌర నూతన సౌర విద్యుత్ పథకం లో విద్యుత్ సౌకర్యం లేనటువంటి 2.35 లక్ష కుటుంబీకులకు ప్రజా సంస్థలు గ్రిడ్ ద్వారా సౌకర్యం లేనటువంటి ప్రతి కుటుంబా నికి ప్రజా సంస్థలు 5 అటవీ హక్కుల చట్టం 2006 (ఎఫ్ఆర్ఏ) లో ఎఫ్ఆర్ఏ విభాగాల ఏర్పాటు మరియు సిఎఫ్ఆర్ నిర్వహణ పరమైన పథకాల అమలు 6. ప్రధానమంత్రి జనఆరోగ్య యోజనలో11,539 గ్రామాలు 7.జాతీయ ఆరోగ్య మిషన్ లో 1000 సంచారం మెడికల్ యూనిట్లు 8.జాతీయ సికిల్ సెల్ మిషన్ లో సికిల్ సెల్ వ్యాధి కొరకు అధీకృత అవగాహన కేంద్ర ఏర్పాటు 9. సమగ్ర శిక్ష అభియాన్ లో 1000 వసతి గృహాలు

ఎం ఓ ఎఫ్ డబ్ల్యూ బహుళ పథకాలు లో రెండు లక్షల లబ్ధిదారులు అయినటువంటి %ఖీ=ూ% పట్టాదారులను స్థిర వ్యవసాయం దిశగా ప్రోత్సహించడం అంగన్వాడి సేవలు లో 8000 అంగన్వాడి కేంద్రాలు టెలికాం సాంకేతిక అభివృద్ధి నిధి లో 5000 గ్రామాలు స్వదేశీ దర్శన్ లో 1000 గిరిజన గృహ నివాసితులకు పీఎం మత్స్య సంపద యోజన లో 10000 సామాజిక మరియు 1లక్ష వ్యక్తిగత లబ్ధిదారులకు చేపల పెంపకం పై సహకారం

నైపుణ్య భారత మిషన్ లో గిరిజన జిల్లాల్లో 1000 నైపుణ్య కేంద్రాలు వి డి వి కె లు గిరిజన సమూహాలు తదితరాలు ఉన్నాయన్నారు. తదనంతరం విద్యార్థిని, విద్యార్థుల నృత్యాలు, ఆలపించిన చైతన్య గీతాలు సభికులను అలరింప జేశాయి.

మెదక్ జిల్లా గిరిజన బాల బాలికలు రాష్ట్రస్థాయిలో క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సముతి స్థానాన్ని సంపాదించుకున్న క్రీడాకారులను అభినందిస్తూ మెమెంటో మెడల్స్ తో ముఖ్య అతిథులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మె%శీ%చు నగేష్,గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ ఆఫీసర్ ఇందిర,జడ్ పి సి ఈ ఓ ఎల్లయ్య,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీమతి నీలిమ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు,గిరిజన సంఘాల నాయకులు,వివిద ప్రాంతాల నుండి విచ్చేసిన గిరిజనులు, విధియార్థినీ విద్యార్థులు మరియు గిరిజన అభివృద్ధి అదికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మె జయప్రదం

**మున్సిపల్ యూనియన్ సీఐటీయూ నాయకులు, కార్మికులతో చర్చలు జరిపిన కమిషనర్**

**పెండింగ్ ఈ ఎస్ ఐ జీతాలు ఈరోజు ఇచ్చేందుకు చెక్కు రాశారు, పీఫ్ త్వరలోనే కడతాము**

**పీఫ్ విత్ డ్రా సమస్య కూడా వారంలో పరిష్కారం చేస్తామని కమిషనర్ గారి స్పష్టమైన హామీతో సమ్మె విరమణ**

**పోరాటలతోనే సమస్యలు పరిష్కారం...సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు**





జహీరాబాద్ నీలగిరి వార్త 15:

జహీరాబాద్ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ ఈ ఎస్ ఐ, పీఫ్ జమ చేయాలని, జీతాలు ఇవ్వాలని, పీఫ్ విత్ డ్రా సమస్య పరిష్కారం కోసం 2 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికుల డిమాండ్స్ పై మున్సిపల్ కమిషనర్ స్పష్టమైన హామీతో సమ్మె విరమణ చేయడం జరిగిందని, పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. సమ్మె సందర్భంగా మున్సిపల్ యూనియన్ సీఐటీయూ నాయకులు, కార్మికులతో కమిషనర్ చర్చలు జరిపి స్పష్టమైన హామీ ఇవ్వడంతో పాటు ఈ ఎస్ ఐ జీతాల అమౌంట్ కు చెక్కు రాసి సంతకాలు చేయ్యడంతో పాటు పీఫ్ విత్ డ్రా వారంలో పరిష్కారం అవుతుందని, పెండింగ్ పీఫ్ అమౌన్ట్ 30 రోజుల్లో జమ చేస్తామని కమిషనర్ సమ్మె టెంట్ వద్దకు వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వడం తో సమ్మె విరమించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సమస్యలు పోరాటం ద్వారానే పరిష్కారం అవుతాయని, ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పోరాడి విజయం సాధించిన కార్మికులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, యూనియన్ సీఐటీయూ నాయకులు కామయ్య, యశోదమ్మ, పున్నెమ్మ, సంజీవ్, మోహన్, నరేష్, గుండు తదితరులు పాల్గొన్నారు.

# శబరిమాత ఆలయానికి కాలినడకన పాదయాత్రతో బయలుదేరిన యువ, భక్తులు



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 15:





మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం జక్కన్నపేట గ్రామానికి చెందిన యువకులు కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని శబరిమాత ఆలయానికి దైవ దర్శనం కోసం శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా గురువారం రాత్రి కాలి నడకన పాదయాత్రతో బయలుదేరారు.ఈ పాదయాత్రలో బోయిని ప్రభాస్,గోవిందు నరేష్,గేడి నందు,గోవిందు రవితేజ, చామంతుల వేణు,ఎల్లాపురం మధు,గంట రవి, మామిళ్ళ దుర్గప్రసాద్,బుర్కగణేష్, మామిండ్ల నందకిషోర్, శీల శ్రీనివాస్,బోయిని నైతిక్, బోయిని మన్వీత్,గోవిందు నందు, శ్రీనివాస్,హర్షవర్ధన్, లాలూ ప్రసాద్,బోయిని చరణ్, కుర్ర ప్రశాంత్,భయ్య సంతోష్, బోయిని రాజు,కొరబోయిన సంజయ్,గంట రవీందర్,శీల రాకేష్,బండ కాడి అరుణ్, బండ కాడి లక్ష్మణ్,గంట మహేష్,బుర్కకృష్ణ,తో పాటు తదితరులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా తాడ్వాయి మండల కేంద్రంలోని శబరిమాత అమ్మవారిని దర్శించు కోవడానికి ప్రతి సంవత్సరం మేము కాలినడకతో పాదయాత్రకు వెళ్లి అమ్మవారిని దర్శించు కోవడంతో మాకు,మా పాడి పంటలకు సుఖసంతోషాలు కలిగిస్తుందని వారు అన్నారు. ఈ శబరి మాత అమ్మవారు మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం తొగిట గ్రామంలో జన్మించిందని అన్నారు. ఈ అమ్మవారు గత కొన్ని దశాబ్దాల కాలంలో తొగిట గ్రామం నుండి వెళ్లిపోయి ఈశ్వర పరమేశ్వరుని ఆజ్ఞతో ఆమె కాలజ్ఞానం గడుపుతూ తాడ్వాయి గ్రామంలోని ఓ గుట్ట వద్ద ఆమె వెలసి శివుని ఆజ్ఞతో అక్కడ శబరిమాత ఆలయం ఏర్పాటు చేసుకుంది. అందులో భాగంగా ఆ అమ్మవారి వద్దకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా భక్తులకు కోరిన విధంగా కొంగుబంగారంగా వారికి దర్శనం ఇచ్చిన శబరిమాత అమ్మవారని వారు తెలిపారు. అలాగే తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, కర్ణాటక,మహారాష్ట్ర,రాజస్థాన్, గుజరాత్,తమిళనాడు, రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వస్తారని వారు తెలిపారు.ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజు అక్కడే స్నానాలు చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు,అన్న ప్రసాదాలు తీసుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకొని వస్తారని వారు తెలిపారు.

# పట్టుదలకు ప్రతిఫలం

**ఎల్లకొండ యువకుడికి గ్రూపు-4 ఉద్యోగం**

**అభినందనలు తెలిపిన గ్రామస్తులు..తదితరులు**

నీలవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం



పేదరిక జీవనం.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య.. తల్లిదండ్రులు వ్యవసాయ జీవినం .. అయినా మొక్కవోని పట్టుదలతో చదివి గ్రూప్-4 విజేతలుగా నిలిచి శెభాష్ అనిపించుకున్నాడు. వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామానికి చెందిన పెద్దమాల్కు ప్రవీణ్ కుమార్.2016-17లో డిగ్రీ పూర్తి చేశాడు.రెండుసార్లు కానిస్టేబుల్ పోస్టులకు సిద్ధమైనా రిటన్ టెస్ట్ పరీక్షల్లో విఫలమయ్యాడు. ఈ నేపథ్యంలో గ్రూప్-4లో మెరుగైన మార్కులు సాధించి సిడిఎంఏ శాఖలో జూనియర్ అకౌంటెంట్ ఎంపికయ్యారు.ఇతని తల్లిదండ్రులు కాంతమ్మవెంకటయ్యలు వ్యవసాయ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.పేద కుటుంబంలో పుట్టిన ప్రవీణ్ కుమార్ పట్టు దలతో చదివి గ్రూప్-4కు ఎంపిక కావడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు,స్నేహితులు,పలువురు అతనికి అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ కార్యకర్తలకు విలువ ఎక్కడుంది

**ఎమ్మెల్యే కాలే యాదయ్య అనుచరులకే పదవుల**

**నవాబుపేట్ మండల ఉపాధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్**




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

చేవెళ్ల నియోజకవర్గంలోని నవాబు పెట్ మండలంలోని కార్యకర్తల ఆవేదనను పట్టించుకోని తమకు న్యాయం చేసే విధంగా అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని నవాబుపేట మండల ఉపాధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్ పేర్కొన్నారు 2014లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కాలే యాదయ్య బిఆర్ఎస్ ప్రభుత్వం రాగానే కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన కాలే యాదయ్య పార్టీలో 10 సంవత్సరాలు పదవులను అనుభవించి నవాబు పేట్ అభివృద్ధికి అడ్డు తలిగి ఎదిరించిన మండల కాంగ్రెస్ కార్యకర్తలను నాన్న కష్టాలకు గురి చేసిన వ్యక్తి కేసులు పెట్టించిన ఘనత ఎమ్మెల్యే కే దక్కుతుంది అని పేర్కొన్నారు .ప్రభుత్వం లేకుండా పార్టీని వదలకుండా పది సంవత్సరాలుగా జెండా మోసి కష్టపడి పని చేసిన మాకు ఎలాంటి పదవులు దక్కకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మళ్లీ మా పార్టీలోకి వచ్చి తన పెత్తనాన్ని చలాయిస్తున్నాడని వారు పేర్కొన్నారు .గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు తన వెనుక ఉన్న కార్యకర్తలకే దళిత బంధు బీసీ బందు మైనార్టీ బంధం చెప్పుకుంటూ పోతే ప్రభుత్వం నుంచి వచ్చిన ఏవైనా నా అనుకున్న వాళ్ళకి కట్టబెట్టారని ఒక సామాన్యమైన ప్రజలకు ఇవ్వలేదని. మళ్లీ తన వెంట ఉన్నవారికి పదవులు ఇచ్చారు అదేవిధంగా మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పార్టీ మారి తన వెంట ఉన్న టిఆర్ఎస్ నాయకులకు ఎలా పదవులు ఇస్తున్నాడని నవాబుపేట మండలం ఉపాధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయకపోతే నోటికాడికి వచ్చిన ముద్దలు లాక్కునే ప్రయత్నం చేస్తారని . అందువలన ప్రతి కార్యకర్త జాగ్రత్తగా పని చేసుకోవాలని నియోజక వర్గం ఇన్చార్జ్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదిగ రామకృష్ణ. నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు వెంకటేష్. యాదగిరి. కుమ్మరిగూడ మాజీ సర్పంచ్ న్యాయవాది గోపాలకృష్ణ. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో లోపించిన పారిశుద్ధ్యం

**పాలకులకు ప్రజా సమస్యలు పట్టవా**

**ఒక వైపు ఈగలు, దోమలు హంగామా**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో అధికారుల నిర్లక్షం వల్ల పారిశుధ్య%శీ% లోపించింది ఇక్కడ పైన చూస్తున్న చిత్రం లింగంపల్లి వెంకట్ రెడ్డి కాలిని లోనిది ఇదే దారిలో నిత్యం వేలాది వాహనాలు, పాదాచారులు నడిచే దారి ముఖ్యం గా దగ్గరలోనే జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ ఉంది నిత్యం విద్యార్థిని విద్యార్థులు నడిచే దారి కూడా ఈ దుర్గంధం వాసన తట్టుకోలేక ముక్కు మ మూసుకొని వెళ్తున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు. దోమలు, ఈగలు వాటిపై వాలి దగ్గరలో ఉన్న ఇండ్లలోకి వస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖా, అదికారులు చెత్త వేయకుండా చూడాలని లేదా ప్రతిరోజు ఉదయం తొందర గా తరించాలని స్థానికులు కోరుతున్నారు చెత్త వేసే వారికి ఫైన్ వేసే విధంగా చర్యలు తీసు కోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నేడు హయత్ నగర్ బార్ అసోసియేషన్ నూతన భవనం నిర్మాణం పనులు ప్రారంభం





హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 15):

హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణ పనులను శనివారం నాడు రంగారెడ్డి జిల్లా న్యాయమూర్తి ఎస్ శశిధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతున్న సందర్భంగా గురువారం న్యాయవాదుల పరస్పర సహకార సంఘం సంచాలకులు బాచిరెడ్డి సాయిరెడ్డి ,హయత్ నగర్ కోర్టు ను సందర్శించి, హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ తో కలిసి అసోసియేషన్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి, న్యాయవాదులు పరస్పర సహకార సంఘం ద్వారా మంజూరైన నిధులు రూ. 7 లక్షల 50 వేల రూపాయలకు సంబంధించిన పత్రాలను అందజేశారు. నేడు జిల్లా న్యాయమూర్తి చేతుల మీదుగా భవన నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా హయత్ నగర్ కోర్టు కార్యనిర్వహణ సభ్యులు, ప్రాక్టీసు చేసే న్యాయవాదులు హర్షం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్,కోర్టు సూపరిండెంట్ దార రాములు ,లైబ్రరీ సెక్రెటరీ మేకల సతీష్, గేమ్స్ సెక్రెటరీ మసీదు శివకుమార్, మహిళ సెక్రెటరీ తూము సరిత,కార్యవర్గ సభ్యులు అవనగంటి నాగిరెడ్డి, వేదం సాయి కృష్ణ, ఎర్రబెల్లి మహేందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది రమణ,చిట్టి సతీష్ గౌడ్, తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి శుక్రవారం వ్రతాలు



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం 5 గంటలకు శ్రీ మహాగణపతి పూజ, శ్రీ భవాని మృత్యుంయేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకంలు, 8 గంటలకు శ్రీ దుర్గా మాత అమ్మవారికి పంచామృత అభిషేక సహస్ర కుంకుమార్చన నిర్వహించడంతోపాటు శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రత పూజలు పూజారి శ్రీ మద్దెలి మల్లికార్జున స్వామి రాగిరి రవి స్వామి చే నిర్వహించినట్లు దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ తెలిపారు. ఉదయం 6:00 కు దేవాలయంలో కార్తీక దీపారాధన వందలాదిమంది మహిళలచే నిర్వహించారని పేర్కొన్నారు. దేవస్థానం ప్రాంగణంలో సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపం మరియు కార్తీక దీపోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.



## రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- బాసర ట్రిబుల్ ఐటీ లో స్వాతి ప్రియ ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**- గ్రేటర్ హైదరాబాదులో శ్రీ చైతన్య, నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలి**

**- ఏఐఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తేది 15-11-2024శుక్రవారం నాడు ఏఐఎఫ్ డి స్ గ్రేటర్ హైదారాబాద్ జిల్లా కమిటీ సమావేశం మియాపూర్,ఎం సి పి ఐ (యు )పార్టీ కార్యాలయం ఎం ఎ నగర్ లో వల్లెపు దినేష్ అధ్యక్షత న సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగడ్డం నాగార్జున హాజరయ్యారు.
ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యా రంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా తయారయ్యిందని, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ భ్రష్టుపట్టించింది. విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయడంలో వైఫల్యం చెందిన విషయాలను కాంగ్రెస్ పార్టీ ఆసరాగా తీసుకొని ఎన్నికల సమయంలో మరియు వివిధ సందర్భాల్లో మేము అధికారంలోకి వస్తే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం అని కాంగ్రెస్ నాయకులు చెప్పడం జరిగింది. విద్యార్థి, యువత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రమైన కృషి చేసారు. ఎట్టకేలకు కాంగ్రెస్ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారు. విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రి దగ్గరే పెట్టుకు న్నాడు. కానీ అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తి అవుతున్న కూడా విద్యారంగంలో ఉన్న సమస్యలపై ఇంతవరకు ఒక్క సమీక్ష సమావేశం కూడా నిర్వహించని పరిస్థితిలో ఉన్నారు. సాక్ష్యాత్తు విద్యాశాఖ రేవంత్ రెడ్డి వద్ద ఉండటం వలన రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని అందరూ భావించారు కానీ నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తు న్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మొదలుకొని విశ్వవిద్యాల యాల వరకు అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడు తున్నారు. గురుకులాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురైతున్నారు. అద్దెభవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో వారు వాటికి తాళాలు వేయడం జరిగింది. విద్యార్థులు స్వచ్చందంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్న అధికారుల్లో చలనం కూడా లేదని, సాంఘిక, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చూపకపోవడం, నాణ్యతతో కూడిన భోజనం పెట్టకపోవడంతో అనేక మంది విద్యార్థులు అనారోగ్యబారిన పడటం, ఇవన్ని సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తు న్నారు. బాసర ట్రిబుల్ ఐటీ విద్యార్థిని స్వాతి ప్రియ ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షిం చాలని అదేవిధంగా గ్రేటర్ హైదారాబాద్లో ఉన్నటువంటి శ్రీ చైతన్య నారాయణ జూనియర్ కళాశాలలో విచ్చలవిడిగా లక్షల ఫీజులు తీసుకుంటూ విద్యార్థులనూ ర్యాంకుల పేరిట ఇబ్బంది గురిచేసి ఆత్మహత్యలకు ప్రేరేపించే విధంగా టార్చర్ పెట్టడం వల్ల విద్యార్థిని విద్యార్థులు శ్రీ చైతన్య నారాయణ జూనియర్ కళాశాలలో ఆత్మ హత్యలకు పాల్పడతావున్నారు దీనిపైన సమగ్రమైన విచారణ చేసి శ్రీ చైతన్య నారాయణ జూనియర్ కళాశాలలను పర్మిషన్ రద్దుచేసి యాజమాన్యంపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.
అనంతరంలిఏ ఐ ఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లే మురళి, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి గార్లు మాట్లాడుతు..రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 7,800 కోట్లు బకాయిలు మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదన చెందుతు న్నారు. తమ కోర్సులు పూర్తి అయినా కూడా కళాశాల యాజ మాన్యాలు తమ యొక్క ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వారు ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడు తున్నారు. కావున రేవంత్ రెడ్డి తక్షణమే విద్యారంగ%శీ%పై సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కారం చేయాలని తెలియజేయడం జరిగింది. లేని పక్షంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. సమావేశానంతరం గ్రేటర్ హైదరాబాద్ కన్వీనింగ్ కమిటీ వేయడం జరిగింది గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ గా-ముత్తెనగరి శ్రీకాంత్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐక్య ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మైదం శెట్టి రమేష్, శ్రీకాంత్ రాజేంద్ర వంశీ దినేష్ వెంకటేష్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## సదర్ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బేరి రామచంద్ర యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సదర్ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు పరిగి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ యాదవ సంఘాలన్నీ ఏకమై బీసీ సంఘాలతో మమేకమై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బీసీ సమగ్ర కుల గణన కార్యక్రమాన్ని సహకరించి అందరూ కూడా తమ తమ కులాల వారీగా యాదవ్ కులం వారు యాదవ్ అని తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమగ్ర కుల గణన వల్ల యాదవులకు బీసీలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు అమలయితాయని రాజకీయంగా యాదవులకు బీసీలకు రాజకీయ వాటా దక్కుతదని రాజకీయ చైతన్యం కోసమే మన సంఘాలన్నీ నిరంతరం పోరాడుతున్నాయి. కాబట్టి తప్పనిసరి అందరూ కూడా మనం మన గ్రామాలలో సర్వేలకు యాదవ్ అని తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నిర్వహించిన యాదవ్ సంఘం సదర్ సంఘం అధ్యక్షులు నడికుడి యాదగిరి యాదవ్ మరియు నడికుడి రఘునాథ్ యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, చంద్రయ్య యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, గున్న భీమయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్, రాము యాదవ్, కృష్ణ యాదవ్, రాజేష్ యాదవ్, అశోక్ యాదవ్, అందెల కుమార్ యాదవ్, రాజు యాదవ్, లోకనాథ్ యాదవ్, నియోజకవర్గ వ్యాధుల సంఘం అధ్యక్షులు కార్యదర్శిలు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సదర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## డబుల్ గోల్డ్ స్కీమ్ పేరుతో మరో దివాల తీసిన ఓ సంస్థ

**(12 వెల్త్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్...) పేరుతో అమాయకులకు ఉచ్చుటోపి...**

**8 మంది, అరెస్ట్.. ముగ్గురు పరారీలో దర్యాప్తు చేస్తున్న సైబరాబాద్ పోలీసులు**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

సులభంగా డబ్బులు సంపాదించడం కోసం జనాలను మోసం చేస్తున్నహో ఘటన హైదరాబాద్ సైబరాబాద్ పరిధిలో 12వెల్త్ సర్వీసెస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్లో జరిగింది.బై బ్యాక్ పాలసీ స్కీమ్, డబుల్ గోల్డ్ స్కీమ్ పేరుతో ప్రైవేటు సంస్థలో పని చేసే పవన్, అతని సహచరులు భారీ మోసానికి పాల్పడ్డారు. పవన్, అతని స్నేహితులు చెప్పిన మాటలు విని ఈ రెండు స్కీముల్లో దాదాపు 3600 మందికి పైగా రూ.300 కోట్లు డిపాజిట్లు కట్టారు.కస్టమర్ల చేత ఎనిమిది లక్షలకు రెండు గుంటల భూమి కొనుగోలు చేయించిన నిందితులు. ప్రతినెలా నాలుగు శాతం లాభం ఇస్తామంటూ ఒప్పందం చేసుకు న్నారు. కొన్ని నెలలు లాభాలు ఇచ్చి ఆపై మొహం చాటే సిన పవన్ కుమార్.మరోవైపు డబల్ గోల్డ్ స్కీం, గోల్డ్ చిట్స్ స్కీం కింద లక్షలు వసూలు చేశారు.పెట్టుబడులు తిరిగి ఇవ్వకపోవడంతో మోసపోయామని గ్రహించన బాధితులు ఈవోడబ్ల్యూ పోలీసులకు పిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీ సులు నిందితుడు పవన్ను అరెస్ట్ చేశారు. అతనికి సహకరించిన ఏడుగురిని కూడా కటకటాల్లోకి పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయ స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు సన్మానం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు కబడ్డీలో జాతీయస్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన సందర్భంగా అధ్యక్షుడు, ఎన్విటి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ రాజకుమార్ రెడ్డి సభ్యులతో కలిసి విద్యార్థులనీ శాలువాలతో సత్కరించి మెమొంటోస్ అందజేసి అభినందనలు తెలియజేసినారు. అనంతరం అధ్యక్షుడు ఎన్విటి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు చాలా ముఖ్యమని శారీరికంగా మానసికంగా ఉల్లాసంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. చదువుతోపాటు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న కృష్ణవేణి టాలెంట్ స్కూలు యజమాన్యాన్ని సిబ్బం దిని వ్యాయామ ఉపాధ్యాయులని అభినందించారు. అం డర్ 14 కబడ్డీ టీం కి తెలంగాణ రాష్ట్రం నుంచి స్టాలిన్ జాదవ్ కెప్టెన్షిప్ చేయడం దేవరకొండ నియోజకవర్గానికి ఎంతో గర్వకారణం అని, పూజ జాతీయస్థాయికి సెలెక్ట్ కావడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. ఇం డోర్ , అవుట్డోర్ స్టేడియాలు అందుబాటులోకి వస్తే ఇలాం టి క్రీడా కళా రత్నాలు దేవరకొండ నియోజకవర్గంలో ఎంతో మంది వెలుగులోకి వస్తారని, నిత్యం సాధన చేయ డానికి క్రీడాస్థలాలు లేకపోవడం ఎంతో దురదృష్టకరమని అన్నారు.దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సం దర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, తాళ్ల సురేష్ ,ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్, భాస్కర్ రెడ్డి, జల్దా వేణు, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ ,జాంగిర్, అశోక్ కుమార్, మహేందర్, పీఈటి లు రజిత, చరణ్, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సిబ్బంది క్రీడాకారులు కళాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చాంపియన్‌గా నిలిచిన కుంగ్ ఫూకి క్రీడాకారిణికి హెూప్ ఫౌండేషన్ అభినందనలు

**నగదు ప్రోత్సాహకం అందచేత**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

పిజెఆర్ స్టేడియం క్రీడాకారిణి పూజిత పటాన్ చెరువు ప్రాంతంలో నిర్వహించిన 3 జాతీయ కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో చాంపియన్ షిప్ ట్రోఫీ సాదించింది. ఈ మేరకు హెూప్ ఫౌండేషన్ కార్యాల యంలో చైర్మెన్ కొండ విజయ్ చాం పియన్ షిప్ సాదించిన పూజిత కోచ్ లక్ష్మన్ నుకొండ విజయ్ అభినందించి, రూ 5 వేల నగదు ప్రోత్సాహక బహు మతి అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు లక్కీ డ్రా ద్వారా బహుమతులు

**మహిళలు సద్వినియోగం చేసుకోవాలి**

**డ్రా తీసి ప్రధమ ద్వితీయ బహుమతులను గుర్తించిన డిపో మేనేజర్**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ డిపో నుండి డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు లక్కీ డ్రా ద్వారా ప్రధమ బహుమతి వీణస్ రెడ్డి, ద్వితీయ బహుమతి అభిలుశ్రీ తృతీయ బహుమతి పల్లవి బహుమతుల డ్రా ద్వారా గెలుపొందిన మహిళల పేర్లను గుర్తించినట్లు దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం దేవరకొండ బస్టాండ్ లో నవంబర్ 1 నుండి 15 వరకు డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు టికెట్ వెనకాల పేరు రాసి బాక్సుల్లో వేసినట్లయితే 15 రోజులకు ఒకసారి నవంబర్ 15 మరియు 31న డ్రా ద్వారా గుర్తించి బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గుర్తించిన మహిళల ఫోన్ నెంబర్ ద్వారా సమాచారం అందించి వారికి బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ యొక్క సదవకాశాన్ని దేవరకొండ డిపో పరిధిలో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ పడాల సైదులు, ఏడీసీలు ఆర్ఎస్ రావు, దీపులాల్,ఎన్వి నారాయణ, కంట్రోలర్ దశరథం ఆర్టీసీ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక సర్వే పై సీఎం కార్యాలయం అధికారులు

## పురోగతిపై సమీక్ష.. సర్వేపై పూర్తి సమాచారాన్ని సేకరించిన సీఎం కార్యాలయ అధికారులు





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని వివిధ వార్డులలో జరుగుతున్న సామాజిక ఆర్థిక సర్వే ఎస్ ఇ ఎస్ పై పురోగతిని తెలుసుకోవడం కోసం హైదరాబాద్ సీఎం కార్యాలయం నుండి అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,దేవరకొండ తాసిల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీడీవో డానియల్, మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్ తో పాటు వార్డు అధికారులను సర్వే సిబ్బందిని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని ఎక్కడ ఎలాంటి అనంతరాలు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. తదుపరి మళ్లీ తిరిగి సర్వే పై తనిఖీలు నిర్వహిస్తామని అధికారులు అప్రమత్తంగా ఉండాలని వేగవంతంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, వార్డు ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్న కాంగ్రెస్ నాయకులు రమేష్





గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి నవంబర్ 15:

గట్టుపల్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని హైదరాబాదులో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ కు శాలువా కప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షులు అబ్బనబోయిన లింగయ్య,టేకుమట్ల శ్రీరాములు, భీమనపల్లి యాదయ్య, యాదయ్య, దిలీపు ,ఇన్నారెడ్డి, టేకుమట్ల నగేష్, సత్తయ్య ,గాలయ్య, నవీన్, సునీల్ చింటూ తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలంలోని మాల్యాల గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి రథోత్సవంలో చందుర్తి-రామన్నపేట అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి వారి కృప కటాక్షాలు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నారు ఇక్కడ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కోటి కార్తీక దీపోత్సవం





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని శుక్రవారం కోటి దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చీదెళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణంలో శివలింగాలకు అభిషేకాలను భక్తులచే నిర్వహించామని అనంతరం కోటి దీపోత్సవం విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అశేషభక్తులు హాజరు కాగా హరినామ స్మరణ ఓం నమశివాయ శివ శివ శంకర శంభో శంకర భక్తులు శివనామస్మరణతో దేవాలయం మారుమోగిందని తెలిపారు. కార్తీకదీపం వెలిగించడం ద్వారా దోషాలు తొలగి శుభాలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. అత్యంత వైభవంగా సుందరంగా శివలింగాన్ని ఏర్పాటు చేసినట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషిమాత దేవాలయంలో కార్తీక పౌర్ణమి పూజలు



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

కార్తీక మాసం రెండవ శుక్రవారం,కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివ రామ కృష్ణ శర్మ శ్రీ సంతోషిమాత అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అమ్మ వారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరించి అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. శుక్రవారం సందర్భంగా శ్రీ సంతోషి మాత అమ్మవారి ఉద్యాపన వ్రతం తో పాటు వడిబియ్య కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి టెంకాయలు రవికలు, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. 21 రకముల హారతులతో అమ్మవారిని కీర్తిస్తూ పాటలు పాడారు. శ్రీ సత్య సాంబ శివ స్వామి వారికి ప్రత్యేక అభిషే కాలు నిర్వహించారు. భక్తులే స్వయంగా స్వామివారి గర్భగుడిలోనికి ప్రవేశించి వారి స్వస్థలతో అభిషేకం చేసుకునే విధంగా ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మండ్ల పల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి కమిటీ సభ్యులు పబ్బ ప్రకాశరావు బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, బెల్దే అశోక్, సోమ శ్రీశైలం, దేవరశెట్టి సోమయ్య ,యామా వెంకటేశ్వర్లు, బ్రాహ్మండ్లపల్లి సంతోష్ కుమార్, దేవి దత్తు, బ్రాహ్మండ్లపల్లి శివప్రసాద్, కొత్తా మల్లికార్జున్ ముదిరెడ్డి లింగారెడ్డి, బ్రాహ్మం డ్లపల్లి నాగమణి, కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ, కొల్లూరి రత్నమాల, భక్తులు డోగుపర్తి ప్రవీణ్ కుమార్ ,వీరవెల్లి విజయ శంకర్, శ్రీకాంత్, ముదిరెడ్డి ప్రభావతి,దేవాలయం అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, దరూరి కృష్ణమాచార్యులు, రామ్ నారాయణపాండే, జగదీశ్వరి దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

## ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం తెల్లవారు జామున నుంచే కుటుంబ సమేతంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించి భక్తి ప్రాశస్త్యాన్ని చాటుకున్నారని స్థానిక శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయం ప్రధాన అర్చకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు వలివేటి వీరభద్ర శర్మ శుక్రవారం తెలిపారు. ఉసిరి కాయలతో, మట్టి, బియ్యం పిండి ప్రమిదలతో కుటుంబ సమేతంగా వచ్చి దీపాలు వెలిగించారని చెప్పారు. హరహర మహాదేవ శంభో శంకర, ఓం నమఃశివాయ అంటూ శివనామ స్మరణతో దేవాలయం భక్తులతో పోటెత్తి మారుమోగింది. ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కావడంతో భక్తుల అత్యంత నిష్టతతో ఉంటూ శివుడిని తలుచుకుంటూ దీపాలు వెలిగిస్తూ, అభిషేకాలు, పూజలు చేస్తే శివుని అనుగ్రహం లభించి, పాపాలు తొలగి పుణ్యం లభిస్తుందని పేర్కొన్నారు.

# స్నేహాన్ని చాటుకున్న పాఠశాల స్నేహితులు..

నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ అనిల్ భగత్ :

మందమర్రి రైలు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన సింగరేణి కార్మికుడు మొగిలి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు చిన్ననాటి స్నేహితులు. కలిసి చదువుకున్న జిల్లా పరిషత్ పాఠశాల స్నేహితులు వాసాల శంకర్, రామ్ వెంకటేశ్వర్లు, అడెపు రాజన్న, రవిలు శుక్రవారం పట్టణంలోని రామాలయం ఏరియాలోని మృతుడు మొగిలి నివాసం మొగిలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు 18000 రూపాయలను అందించి మానవత్వం చాటుకున్నారు.

# రాజన్న ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల దీపారాధన



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు భక్తి భక్తిశ్రద్ధలతో కార్తీక దీపారాధన చేస్తున్నారు. వేకువ జామునే ఆలయానికి చేరుకుని శివకేశవులకు పూజలు నిర్వహించి కార్తీకదీపం వెలిగించి భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు కార్తీక మాసంలో కార్తీక దీపాలు వెలిగిస్తే మంచి జరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని భక్తులు తెలిపారు.

# పెండ్లి వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణానికి చెందిన గోగికార్ వారి నాంపెల్లికి చెందిన జడల వారి రిసెప్షన్ వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి కౌన్సిలర్ నరాల శేఖర్ నీలం శేఖర్ బొజ్జ కనకయ్య సోర్పుల రాజయ్య వాసాల శ్రీనివాస్ కూరగాయల శేఖర్ మల్లేశం మధు రాజురాజశేఖర్ రా%శీ%బాబు అశోక్ షాదుల్ల అభిమన్యు యాదవ్,విజయ్ యాదవ్ రవి ముదాం శ్రీను విక్రమ్ యాదవ్ తదితరులు.

# ఏరియాలో ఆయుర్వేద వైద్య శిబిరం



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మందమర్రి ఏరియాలోని సి ఈ ఆర్ క్లబ్ వేదికగా ఆదివారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం ప్రకటన ద్వారా పేర్కొన్నారు. డాక్టర్ విశ్వనాథ మహర్షి మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం వరకు ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పిల్లలమర్రిలో భక్త జన సందోహం

## మహాశివరాత్రిని తలపించిన కార్తీక పౌర్ణమి వేడుకలు

## భారీగా శివాలయాలకు తరలివచ్చిన భక్తులు



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

పిల్లలమర్రి శివాలయాలు కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తజన సందోహంతో కిటకిటలాడాయి. తెల్లవారుజామున ఎరకేశ్వర, నామేశ్వర, త్రికుటాలయాల్లో జరిగే రుద్రాభిషేకాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

**శివరాత్రి వేడుకలను తలపించిన కార్తీక పౌర్ణమి వేడుకలు**

పరమశివునికి ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి రోజున కార్తీక దీపాలు వెలిగించేందుకు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు కాకతీయులు నాటి పిల్లలమర్రి శివాలయాలకు తరలివచ్చారు. భక్తుల రద్దీతో కార్తీక పౌర్ణమి వేడుకలు మహాశివరాత్రిని తలపించాయి .శివనామస్మరణతో మార్మోగిన దేవాలయాలు హర హర మహాదేవ శంభో శంకర, ఓం నమ:శివాయ, మంత్రచ్చారణతో శివాలయాలు మార్మోగాయి

# శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో దీపోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసం శుక్రవారం దేవాలయంలో కార్తీక దీపాలను అంగరంగ వైభవంగా వెలిగించారు. అధ్యక్షులు వనం జగదీశ్వర్ మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి స్వామివారికి హారతులు ఇచ్చామని తెలిపారు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేశారని ఆయన తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రమాదిగ జేఏసి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడుగా సిర్రా శ్రీనివాస్ నియామకం

మునగాల:ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 15



మునగాల:మండలవరిధిలో కలుకోవ గ్రామవాసి చిర్ర శ్రీనివాస్‌ను తెలంగాణ రాష్ట్ర మాదిగ జేఏసీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా కలుకోవ మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్,ను రాష్ట్రఅధ్యక్షులు పిడమర్తి రవి, ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశారు, ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చిర శ్రీనివాస్ మాట్లాడుతూ, మా 30 సంవత్సరాలుగా మాదిగలు చేస్తున్న పోరాటం ఏ బి సి డి లు సాధించి అమలు చేసే దిశగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని వారు కోరారు నన్ను ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి గారికి కొండమీద గోవిందరావు,కి బెజవాడ శ్రావణ్, కి ధన్యవాదాలు తెలియజేశారుతెలంగాణ రాష్ట్ర మాదిగ జేఏసీ సూర్యపేట జిల్లా అధ్యక్షుడిగా నన్ను ఎంపిక చేసిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీరాష్ట్ర అధ్యక్షులు పెడమర్తి రవి,కి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీద గోవిందరావుకి రాష్ట్రనాయకులు బెజవాడ శ్రావణ్, కి ధన్యవాదాలు తెలిపారు.

# తంగళ్లపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదుపై బూత్ స్థాయి సమావేశం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదుపై బూత్ స్థాయి సమావేశాన్ని మండల అద్యక్షులు యాచమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి గూడూరి భాస్కర్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సంటి మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తంగళ్ళపల్లిలో 50 బూత్ లు ఉన్నాయని ప్రతి బూత్ లో ఇద్దరు సభ్యులు ఒక్కొక్కరూ 100 క్రియాశీల సభ్యత్వాలు చేయాలని సూచించారు. నవంబర్ 17వ తేదీతో సభ్యత్వ నమోదుకు గడువు ముగియనుందని ఆ లోపు ఎక్కువ సంఖ్యలో సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని పేర్కొన్నారు. తదుపరి బూత్ అధ్యక్షుల ఎంపిక ఈ నెల 25 లోపు పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఇటుకల మహేందర్ జంగం కిషన్ బలగం భాస్కర్ ఆశీర్వాదం అభిలాష్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రాజన్న ఆలయంలోని పరిసరాలను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 20న వేములవాడకు వస్తున్న సందర్భముగా రాజన్న ఆలయంలోని పరిసరాలను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఎస్పీ అఖిల్ మహాజన్ ఈవో వినోద్ రెడ్డి.

# కార్తీక పౌర్ణమి దీప సమర్పణలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం నాగమయ్య ఆలయం పసునూటి కాలువ ద్వారక పేట, కార్తీక మాసం పౌర్ణమి పర్వదిన సందర్భంగా సుబ్రహ్మణ్యం నాగమయ్య ఆలయంలో పుట్టలో పాలు పండ్లు పసుపు కుంకుమ అక్షితలు పూలు దీపవత్తులు వెలిగించిన దంపతులు భక్తులు విశేషంగా నాగమయ్య కీ పూజాదికలు చేశారు, అర్చకులు రామాచార్య, రంగనాధ స్వామి కీ దీప దాన సమర్పన చేసి సౌభాగ్య ము కొరకు భక్తులు మొక్కులు సమర్పించు కున్నారు, ఆనంతరం భక్తులకు ఆశీర్వాదాలు అందజేశారు.

# నూడిల్స్‌లో బొద్దింక

## ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో నిర్వాకం...



హైదరాబాద్,కార్వాన్: నీలగిరి వార్త

నూడిల్స్ తినడానికి ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌కు వెళ్ళి ఆహారంలో బొద్దింకను చూ కస్టమర్ ఖంగుతిన్నారు. శుక్రవారం నాంపల్లి లోని రెడ్ హిల్స్ నీలోఫర్ హాస్పిటల్ దగ్గర ఉన్న ఒక ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో తినటానికి ఓ కస్టమర్ వెళ్ళాడు .ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో నూడిల్స్ ఆర్డర్ చేయగా అందులో బొద్దింక ప్రత్యక్షమైంది. ఇక్కడ అపరిశుభ్రమైన పరిసరాల్లో నే ఆహారాన్ని తయారు చేస్తుంటంతోనే తరుచు ఇలాంటి పరిస్థితులు నెలకొంటున్నాయి. తయారీ చేసే ప్రాంతంలో నీట్ నెస్ పాటించకపోవటంతో తినే ఆహారంలో పురుగులు వస్తున్నాయని అయినా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాకులు మాత్రం లైట్ తీసుకుంటూ పట్టించుకోవటం లేదని కస్టమర్ వాపోయారు. ఈ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పై గతంలో కూడా ఫిర్యాదులు ఉన్నాయి. నిత్యం ఫుడ్ సెఫ్టీ అధికారులు ఫీల్డ్ లో తిరుగుతూ హోటళ్ళ యాజమాన్యాల వద్ద వసూళ్ళపై చూయిస్తున్న శ్రద్ధ నాణ్యత విషయంలో మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిహెచ్‌ఎంసి అధికారులు నీట్ నెస్ పాటించని హోటళ్ళు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై సీరియస్ చర్యలు తీసుకోవాలి. ఇదిలా వుంటే నూడుల్స్ లో బొద్దింక ఫోటో కాస్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది...

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం

## గ్రంథాలయం చైర్మన్‌గా నాగుల సత్యనారాయణ గౌడ్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోనీ లహరీ గ్రాండ్ హోటల్ లో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గా నాగుల



సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సిరిసిల్ల నియోజక వర్గ ఇంఛార్జి కేకే మహేందర్ రెడ్డి రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మెన్ రియాజ్ తో కలసి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేస్తున్న పాల్గొన్నారు.

# బీజేపీ ప్రచారంలో రాష్ట్ర సీనియర్ నాయకుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహారాష్ట్ర శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా 3 సార్లు హ్యాట్రిక్ గా గెలిచినా హింగన్ ఘాట్ నియోజకవర్గం అభ్యర్థి శ్రీ సమీర్ కునావర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారితో పాటు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి ఎర్రబెల్లి ప్రదీప్ రావు తో పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొని అనంతరం గురునానాక్ జయంతి సందర్భంగా పంజాబీ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన శిబిరన్న రక్తదాన శిబిరన్ని సందర్శించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ మాట్లాడుతూ మహారాష్ట్ర లో 5 గ్యారంటీలతో కాంగ్రెస్ మరో మోసానికి తెర చేయిని నమ్మితే నట్టేట మునుగుడే దీనికి ప్రత్యేక సాక్షం తెలంగాణ రాష్ట్రం , కర్ణాటక రాష్ట్రలే అందుకు సాక్ష్యం. ఎన్నికల ప్రచారంలో ప్రజల దగ్గరకు వెళ్లి మోదీ యొక్క అభివృద్ధి పరిపాలన, కేంద్ర పథకాలను వివరిస్తుంటే ప్రజలు మోదీకి స్వచ్ఛందంగా స్వాగతిస్తున్నారు అని.



ప్రపంచం దేశాలే ఇప్పుడు మన భారత దేశం వైపే చూసేలా మన ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి చేసారని అని, ప్రపంచంలోనే అత్యంత శక్తి వంతమైనా నాయ కుడిగా మన భారత ప్రధాని నరేంద్ర మోదీ కీర్తించ బడ్డారు అని అన్నారు. ఈ ప్రచారంలో గాడిపెల్లి రాజేశ్వర్ రావు ,హింగన్ ఘాట్ నియోజకవర్గ, వర్ధ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వారసత్వం పరిరక్షించే దిశగా చర్యలు

## జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి



నీలగిరి వార్త బ్యూరో ఖమ్మం

గిరిజన సాంస్కృతిక వారసత్వం, జాతీయ గౌరవాన్ని పరిరక్షించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం ధర్తి ఆలా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు గిరిజన గౌరవ దినోత్సవ సమారోహము సందర్భంగా స్థానిక గిరిజన భవన్ లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పాల్గొని, ధర్తీ ఆలా భగవాన్ బిర్సా ముండాహచిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ,హగిరిజన సాంస్కృతిక వారసత్వం, జాతీయ గౌరవాన్ని పరిరక్షించి , దేశ చరిత్ర సంస్కృతి లో గిరిజన సమాజాల సహకారాన్ని స్మరించుకునేందుకు భారత దేశ ప్రభుత్వం నవంబర్ 15వ తేదీన జన జాతీయ గౌరవ దివాస్ గా నిర్వహిస్తుందని, ధర్తీ ఆలా భగవాన్ బిర్సా ముండా జయంతి నాడు ఈ



వేడుకలు జరుగుతాయని తెలిపారు. ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 19వ శతాబ్దానికి చెందిన ప్రముఖ ఆదివాసి ప్రజా నాయకుడు, ఈయన నేతృత్వంలో ఉల్గులాన్ ఒక గొప్ప ఉద్యమం నడిచిందని అన్నారు.హా1875 నవంబర్ 15న జార□ండ్ రాష్ట్రం రాంచీలో ఉలీహతు గ్రామంలో జన్మించారని తెలిపారు. బ్రిటిష్ పాలకుల అరాచకం వల్ల తన సమాజం ఎదుర్కొంటున్న దుస్థితి గురించి ఆలోచించి పోరాటం చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దరి అభ జాతీయ గ్రామీణ ఉత్కర్ష యోజనహక్రింద గిరిజన జనాభా అధికంగా ఉండే గ్రామాల్లో ఆరోగ్యం, విద్య జీవనోపాధి వంటి కీలక రంగాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. వేడుకల్లో చేపట్టిన గిరిజన సాంస్కృతిక కార్యక్ర మాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారులు జహీరుద్దీన్, సత్యవతి, గిరిజన సంఘం అధ్యక్షులు భూక్యా వీరభద్రం, సంత్ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బి. కిషన్ నాయక్, ఏసీఎంఓ రాములు, జిసిసి మేనేజర్, గిరిజన సంఘాల నాయకులు మంగ్య నాయక్, బి. శోభన్ నాయక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయాల్లో కార్తీక శోభ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం బొమ్మల గుడిలో శు క్రవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఐదు గంటలకు మహాన్యాస రుద్రాభిషేకం శివునికి జరపడం జరిగింది. తదనంతరం వేలాదిమంది మహిళలు ఆలయంలో 365 వత్తులు కాల్చి వారి జీవనం సాఫీగా సాగాలని పాడిపం టలు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలగాలని ఆ శివుని ప్రార్థిస్తూ వారి మొక్కులు చెల్లించుకోవడం జరిగినది. సాయంకాలం ఐదు గంటలకు లక్ష దీపారాధన కార్యక్రమం మహిళలచే పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగినది అనంతరం. స్వామివారి శివుని పల్లకి సేవ నిర్వ హించి జ్వాలతోరణాన్ని వెలిగించడం జరిగినది జాల తోరణం వెలిగించడం జరిగింది శివునికి అభిషేకా నంతరం ప్రసాదాలు భక్తులకు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాపర్తి శంకర్ శర్మ శివశర్మ రాజేందర్ శర్మ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వగిలిశెట్టి అనిల్ కుమార్ దంపతులు . కోల శ్రీధర్ కోల



మధు దంపతులు ఆలయ మాజీ ధర్మకర్తలు నాగపురి అశోక్ వల్లకట్ల ధనలక్ష్మి నాగమణి టింగిలికారి నాగరాణి హేమంత్ సుంకరి సంజీవ్ దంపతులు పొగాకు సందీప్ కొండూరు శివప్రసాద్ దంపతులు గోగి కార్ రవీందర్ ఆలయ క్లర్క్ సరిత ఆలయ సేవకులు పుప్పాల సంజీవ్ గోవికారి శ్రీకాంత్ వగిలిశెట్టి రాఘవ వగిలిశెట్టి సాయి రిత్విక్ పెద్ద ఎత్తున భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు

## -18 నుంచి 25 వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ బ్యూరో నీలగిరి వార్త : ,నవంబర్ 15:

గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు కొనసాగుతుందని సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ పత్రికలు, టీవీ న్యూస్ చానళ్ళలో పని చేస్తున్న జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు మరోసారి సభ్యత్వ నమోదు చేపట్టాలని సొసైటీ కార్యవర్గం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈ మేరకు వారం రోజుల పాటు సభ్యత్వ నమోదు ఉంటుందని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అర్హులైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. స్థానిక వర్కింగ్ జర్నలిస్టుగా కనీసం ఐదేళ్ల సర్వీస్ ఆధారాలతో పాటు ప్రస్తుతం జర్నలిస్టుగా పని చేస్తున్నట్లు ధృవీకరణ పత్రం (ఐడీ కార్డు, అక్రిడిటేషన్ కార్డు లేదా మీడియా సంస్థ నుంచి అపాయింట్మెంట్ లెటర్) తో పాటు స్థానిక నివాస ధృవీకరణ (ఆధార్ కార్డు లేదా గ్యాస్ బిల్, కరెంట్ బిల్లు), రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు దరఖాస్తు ఫారానికి జత చేయాలని వారు సూచించారు. వీటితో పాటు ఈ నెల 18 నుంచి 25వ తేదీ లోపల " గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ" పేరిట రూ. 1550 బ్యాంక్ డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ),రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు దరఖాస్తు ఫారానికి జత చేయాలని కోరారు. దరఖాస్తు ఫారాలు వనస్థలిపురంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి దగ్గరలోని టీవీ కాలనీ ఫేస్ 4, ప్లాట్ నెంబర్ 198 లో గల సొసైటీ కార్యాలయంలో ఉదయం10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు లభిస్తాయని, అర్హులైన జర్నలిస్టులు సభ్యత్వానికి కావలసిన సర్వీస్ ఆధారాలు, డీడీ తీసుకుని వచ్చి దరఖాస్తు ఫారం నింపి సమర్పిం చాలని వారు విజ్ఞప్తి చేశారు. సర్వీస్ సీనియారిటీ కోసం మీ పూర్తి సర్వీసు సీనియారిటీ ఆధారాలు ఉంటే జత చేయాలని సూచించారు. మిగతా వివరాలకు 9100933 723,7799681212,9393353519లను సంప్రదించాలని కోరారు.

# వేటగాలు అమర్చిన విద్యుత్ తీగలకు బర్రెలు బలి..



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని సారంగాపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు తగిలి రెండు గేదెలు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పట్టణంలో నివాసం ఉంటున్న ఇంధూరి శంకర్ కు చెందిన పాడి గేదెలు బుధవారం ఉదయం మేతకు వెళ్లి తిరిగి రాకపోవడంతో రెండు రోజుల పాటు వెతికారు. శుక్రవారం అటవీ ప్రాంతంలోని దుబ్బపల్లి మార్గం సమీపంలో బర్రెలు మృతి చెంది కనిపించడంతో రైతు శంకర్ కన్నీరు మున్నీరుగా విలపించారు. ఘటన స్థలంలో వన్యప్రాణుల కోసం వేటగాలు అమర్చిన విద్యుత్ తీగలు ధ్వంసంమై గేదెలు మృతి చెందిన అనవాలు కనిపిస్తున్నాయి.

# వైభవంగా సత్యనారాయణ వ్రతం మహోత్సవాలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరంలోని రంగనాథ స్వామి దేవాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకొని దేవాలయ ఆవరణలో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవాలను నిర్వహించినారు ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో గ్రానైట్ కొరకు రెండు లక్షల రూపాయలు విరాళాన్ని గోసికొండ సుధాకర్ శకుంతల దంపతులు ప్రకటించారుఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకట్రావు దేవాలయ మాజీ అధ్యక్షులు వంగరి రవి కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబి సాంబరాజు దంపతులు బూర్ల నరేందర్ దంపతులు దేవాలయ మాజీ కమిటీ సభ్యులు సాంబారి ప్రభాకర్ సుల్తానా సమ్మక్క కూరపాటి రోజా మంచాల సృజన ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు గడ్డం భాస్కర్ తదిత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గురునానక్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

దేశాయిపేట రోడ్ కెఆర్ గార్డెన్ లో నిర్వహించిన ఆధ్యాత్మిక గురువు, సిక్కు మత స్థాపకుడు గురు నానక్ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు . అనంతరం సిక్కు మత పెద్దలు సిక్కు మత సంప్రదాయ ప్రకారం కొండా మురళీధర్ రావు కి తలపాగ కట్టి శాలువాతో సత్కరించడం జరిగింది..

# భద్రకాళి ఆలయంలో ఘనంగా జ్వాలతోరణం వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కార్తీక మాసం పురస్కరించుకొని భద్రకాళి ఆలయం జ్వాలాతోరణం నిర్వహించిన ఆలయ అర్చకులు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తోపాటు ఆలయ ఈవో శేషు భారతి అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## కేంద్ర బాల సాహిత్య కవి సమ్మేళనానికి సునంద హాజరు

**ఖమ్మం జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం**





**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్15:**
కేంద్ర బాల సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఉత్తర ప్రదేశ్ లోని లక్నోలో నిర్వహించిన బాల సాహిత్య కవి సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి రెండు తెలుగు రాష్ట్రాల తరుపున ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ బాల సాహితీ వేత్త, ఉపాధ్యాయురాలు పురిమళ్ల సునంద ఒక్కరే హాజరయ్యారు. ఈ సందర్భంగా సునంద హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో గానం చేసిన బాల గేయాలు సాహితీ వేత్తల నుండి ప్రశంసలు అందుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని బాల సాహిత్య అకాడమీ అధ్యక్షులు మాధవ్ కౌశిక్, ఉపాధ్యక్షులు కుముద్ శర్మ నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో లతా హిరాని (గుజరాతీ), సురేంద్ర విక్రమ్ (హిందీ), కోసినామ్ మంగోల్ (మణిపురి), షోహబ్ నిజాం (ఉర్దూ) పాల్గొన్నారు.

## అన్నం సేవా ఫౌండేషన్‌లో మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతిని నవంబర్ 15:**
ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జన్మదిన వేడుకలు జిల్లా కాంగ్రెస్ నాయకులు పగడాల కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో అన్నం సేవా ఫౌండేషన్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు సుమారు 300 మంది అనాధలకు పండ్లు రొట్టెలు పంపిణీ చేసి వారి మధ్య తుమ్మల జన్మదిన వేడుకల కేక్ ని కట్ చేసి వారితోపాటు ఆనందం పంచుకున్నారు ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ తుమ్మల సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని పేద ప్రజలకు ఇంకా మరింత సేవ చేయడానికి ఆ భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్లు ఆయుష ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని అన్నారు మచ్చలేని మహానాయకుడు అభివృద్ధి తప్ప వేరే ధ్యాసలేని రాజకీయ దురదరుడు తుమ్మల నాగేశ్వరరావు గారు, తన 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని అనేక మంత్రి పదవులు అలంకరించి అట్టడుగు వర్గాలకు చేయుచున్నందించి తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లానే ఉన్నత స్థానంలో నిలబెట్టారు అటువంటి వ్యక్తి ఆధ్వర్యంలో పనిచేయటం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఆసిఫ్ షెట్టి రంగారావు నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ సముద్రాల శ్రీనివాసరావు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి తుపాకుల మధు మేకల అశోక్ నాంపల్లి శంకరయ్య నరసింహారావు శీలం గోపాల్ రెడ్డి అన్నం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా జిఎంను సన్మానించిన జేకే కాలనీ వాకర్స్ క్లబ్ సభ్యులు

**ఇల్లందు, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 15**
:సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను జెకె కాలనీ వాకర్స్ క్లబ్ అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జెకె కాలనీ సింగరేణి పాఠశాల మైదానం నందు ఉద్యోగుల కొరకు వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజల కొరకు వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్, బాస్కెట్ బాల్ కోర్టును ఆధునికరించారు. అంతేకాకుండా గ్రౌండ్ నందు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసారు. క్రీడాకారులకు, ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు వారు వ్యాయామం చేసుకునేందుకు అనేకరకాల సౌకర్యాలను కల్పించారని వారు ఇల్లందు ఏరియాను ఉత్పత్తి ఉత్పాదకత, రవాణాలో అన్ని ఏరియాల కంటే ముందంజలో నిలిపారని, బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక రకాలైన సంక్షేమ కార్యక్రమాలను జీఎం జాన్ ఆనంద్ నిర్వహించారనీ వారు ఆయన సేవలను కొనియాడారు. ఈనెల 30వ తేదీన ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా జాన్ ఆనంద్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ భగవంతుడు వారికి అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించి సుఖశాంతులతో జీవించేలా దీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డిప్యూటీ మేనేజర్ మహేష్, మున్సిపాలిటీ మేనేజర్ అంకుషావలి, దిండిగాల రాజేందర్, గిన్నారపు రాజేష్, యస్కే జానీ, రంగనాథం, నాగేశ్వర రావు, సంతోష్ కుమార్, ఆనంద్, సాంబ మహేష్, పరుచూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ చేసిన కౌన్సిలర్ కల్లూరి రాజు



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
సిరిసిల్ల పట్టణ సుందరయ్య నగర్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన అక్కపెల్లి రాజవ్వ ఇటీవల మరణించగా స్థానిక కౌన్సిలర్ కల్లూరి రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని తెలియజేస్తూ తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్ కొక్కుల నర్సయ్య కోడూరి మల్లేశం అడిగొప్పుల దేవదాస్ లింగంపెల్లి దేవయ్య కొండి రాజు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వారసత్వం పరిరక్షించే దిశగా చర్యలు

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి**





**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 15:**
గిరిజన సాంస్కృతిక వారసత్వం, జాతీయ గౌరవాన్ని పరిరక్షించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం ధర్తి ఆలా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు గిరిజన గౌరవ దినోత్సవ సమారోహము సందర్భంగా స్థానిక గిరిజన భవన్ లో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొని, ధర్తీ ఆలా భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ గిరిజన సాంస్కృతిక వారసత్వం, జాతీయ గౌరవాన్ని పరిరక్షించి , దేశ చరిత్ర సంస్కృతిలో గిరిజన సమాజాల సహకారాన్ని స్మరించుకునేందుకు భారత దేశ ప్రభుత్వం నవంబర్ 15వ తేదీన జన జాతీయ గౌరవ దివాస్ గా నిర్వహిస్తుందని, ధర్తీ ఆలా భగవాన్ బిర్సా ముండా జయంతి నాడు ఈ వేడుకలు జరుగుతాయని తెలిపారు. ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 19వ శతాబ్దానికి చెందిన ప్రముఖ ఆదివాసి ప్రజా నాయకుడు, ఈయన నేతృత్వంలో ఉల్గులాన్ ఒక గొప్ప ఉద్యమం నడిచిందని అన్నారు.హా1875 నవంబర్ 15న జార□ండ్ రాష్ట్రం రాంచీలో ఉలీహతు గ్రామంలో జన్మించారని తెలిపారు. బ్రిటిష్ పాలకుల అరాచకం వల్ల తన సమాజం ఎదుర్కొంటున్న దుస్థితి గురించి ఆలోచించి పోరాటం చేశారని అన్నారు. ప్రస్తుత సంవత్సరం 4వ జన జాతీయ గౌరవ దివస్ వేడుకలు నిర్వహించుకుంటున్నామని, మన తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమం గురించి ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. బడ్జెట్లో ఎస్టీల ప్రత్యేక అభివృద్ధి నిధి కింద 17 వేల 56 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దరి అభ జాతీయ గ్రామీణ ఉత్కర్ష యోజన క్రింద గిరిజన జనాభా అధికంగా ఉండే గ్రామాల్లో ఆరోగ్యం, విద్య జీవనోపాధి వంటి కీలక రంగాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. వేడుకల్లో చేపట్టిన గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారులు జహీరుద్దీన్, సత్యవతి, గిరిజన సంఘం అధ్యక్షులు భూక్యా వీరభద్రం, సంత్ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బి. కిషన్ నాయక్, ఏసీఎంఓ రాములు, జిసిసి మేనేజర్, గిరిజన సంఘాల నాయకులు మంగ్య నాయక్, బి. శోభన్ నాయక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జీతిష్ వి పాటిల్



**భద్రాచలం నీలగిరి వార్త :**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను కుటుంబంలోని ప్రతి ఒక్కరిని మిస్ కాకుండా నమోదు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

శుక్రవారం భద్రాచలంలోని ఐటీడీఏ రోడ్డులో ఇంటింటి సర్వేను ఆయన పర్యవేక్షించి వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటర్ లను అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఏమైనా ఉంటే సూపర్వైజర్లకు మరియు ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకొని రావాలని ఆయన అన్నారు. ఈ నెలలో ఇంటింటికి స్టిక్కర్ వేసిన ఇండ్లను తప్పనిసరిగా కుటుంబంలోని ప్రతి ఒక్కరిని వదలకుండా వివరాలు పొందుపరచాలని, సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ మరియు కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి 57 పైగా అంశాలలో వివరాలు నమోదు చేయాలని అన్నారు. నమోదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచాలని, ఎటువంటి పొరపాట్లు లేకుండా ఆన్లైన్లో నిర్దిష్ట సమయంలో నమోదు చేయాలని అన్నారు. అనంతరం గోదావరి స్నానాల ఘాటులను పరిశీలించి శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శనానికి ముందు వచ్చే భక్తులు తప్పనిసరిగా గోదావరిలో స్నానం చేస్తారని, సరదాగా గోదావరిలో విహరించడానికి తక్కువ రేట్ లో ప్రయాణించడానికి పుట్టిలాంటి పడవలు ఉపయోగించుకునే విధంగా మత్స్య శాఖ వారు ఏర్పాట్లు చేయాలని, ఇటువంటి చిన్నపాటి పడవల వలన భక్తులకు ఆర్థికంగా వెసులుబాటు కల్పించడమే కాక సమయం వృధా కాకుండా త్వరగా విహరించి దైవదర్శనానికి వెళ్లిపోవచ్చని ఆయన అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పర్యాటక స్థలంగా ఏర్పాట్ల కొరకు కిన్నెరసాని తుమ్మలచెరువు రేగళ్ల ఇంకా కొన్ని మండలాలలో ప్రత్యేకించి చెరువులను గుర్తించామని తప్పనిసరిగా పుట్టి లాంటి పడవలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. భక్తులు గోదావరిలో స్నానాలకు లోతు ప్రదేశాలకు వెళ్లకుండా రేవు నుండి పది మీటర్ల దూరంలో గొలుసులతో స్తంభాలు ఏర్పాటు చేస్తామని అక్కడ అందుబాటులో లైఫ్ జాకెట్లు లైఫ్ రింగు బాల్స్ ఉంచుతామని ఎవరైనా యాత్రికులు నీటిలో మునిగిపోతే అక్కడ ఉన్న భక్తులు వారికి అందించే విధంగా అందుబాటులో ఉంచుతామని అన్నారు. అనంతరం భద్రాచలంలోని శిశు గృహ కేంద్రాన్ని పరిశీలించి ఎవరికి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, దేవస్థానం ఈవో రమాదేవి, ఇరిగేషన్ ఏఈ వెంకటేష్, తహసిల్దార్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ రాంబాబు, లైఫ్ జాకెట్ల ప్రాసెసింగ్ సభ్యుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ మార్పులో మీడియా పాత్ర కీలకం



**జియం జాన్ ఆనంద్**



**ఇల్లందు, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 15:**
సమాజం మార్పు చెందడంలో మీడియా రంగం ఎంతో కీలకమని సింగరేణి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ అన్నారు. శుక్రవారం స్థానిక వైసీఓఏ క్లబ్లో ఇల్లందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. మీ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని మీడియా ప్రపంచానికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా మీడియా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థలతో పాటు ఇతర రంగాల్లో జరిగే మంచి చెడులను మీడియా వెలికితీసి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. తాను 41ఏళ్ల క్రితం సింగరేణి ఉద్యోగ ప్రస్థానాన్ని ఇల్లందులోనే ప్రారంభించడం జరిగిందని, పదవి విరమణ సైతం ఇల్లందులోనే చేయడం సంతోషకరమన్నారు. 17 నెలల క్రితం ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్గా బాధ్యతలు స్వీకరించానని, సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలతో పాటు కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. తాను జిఎంగా ఇల్లందుకు ఉపయోగపడే కార్యక్రమాలు చేశానని అందులో భాగంగా జెకె సింగరేణి స్కూల్ గ్రౌండ్, 24 ఏరియా రన్స్ అండ్ గోల్డ్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ తో పాటు జెకె గ్రౌండ్లో లైటింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 24 ఏరియా కమ్యూనిటీ హాల్, వైసిఓఏ క్లబ్, టేకులపల్లి సిఆర్ క్లబ్లను ఆధునికరించడం జరిగిందని తెలిపారు. ఇల్లందు ఏరియా పేరు చిరస్థాయిగా నిలిచిపోయేందుకు కరెంట్ ఆఫీస్ డివైడర్ మధ్యలో సింగరేణి ప్రతిమలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి అన్ని ఏరియాల కంటే ఇల్లందు ఏరియా అగ్రభాగాన నిలవడం సంతోషకరమన్నారు. జెకె కాలనీ కార్మిక వాడల్లో మంచినీటి సమస్య లేకుండా ఉండేందుకు 1.5 కిలోమీటర్ల మేర పైప్లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే నీటి సమస్య ఉండదని స్పష్టం చేశారు. అనంతరం ఈనెల 30న పదవి విరమణ చేసున్న ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను ఇల్లందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శాలువా, మొక్కలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, డీజీఎం పర్సనల్ జీవి మోహన్రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ కృష్ణమోహన్, గోవిందరావు, పర్సనల్ అధికారులు సాయిస్వరూప్, గొల్ల సుధాకర్, గుర్తింపుసంఘ బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ బ్రాంచ్ కార్యదర్శి భూక్య నాగేశ్వరరావు, అధికారులు నాగరాజు నాయక్, మహేష్, నాగేశ్వరరావు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**- రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**

**- జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 46 సీసీ కెమెరాలు ప్రారంభం**



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
ఐడిఓసి ఆవరణలో జిల్లా పరిధిలో సిరిసిల్ల వేములవాడ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 46 సీసీటీవీ కెమెరాలను వర్చువల్ ద్వారా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లతో కలసి ప్రారంభించిన మంత్రి.జిల్లాలో ప్రధాన రహదారులు ఆయన బోయినపల్లి నుండి జిల్లెల్ల వరకు రుద్రంగి నుండి వేములవాడ వరకు పైలెట్ ప్రాజెక్టుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. త్వరలో ఎల్లారెడ్డిపేట్ నుండి గంభీరావుపేట మండలం పెద్దమ్మ చెక్ పోస్ట్ వరకు సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పెద్ద పీట వేస్తూ అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజల ధన మాన ప్రాణ రక్షణనే ధ్యేయంగా పోలీసులు విధులు నిర్వహించడం జరుగుతుంది జిల్లాలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు ప్రజలు స్వచ్ఛంధంగా ముందుకు రావాలని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీస్ వారితో సమానమని, నేరాల నియాత్రణలో, శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని మంత్రి గారు తెలిపారు. జిల్లాలో నేరాల నియంత్రణ కోసం వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేయడం జరిగిందని,కమాండ్ కంట్రోల్ ద్వారా జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల ద్వారా గుర్తించవచ్చు అన్నారు. జిల్లాలో గ్రామాలలో పట్టణాలలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా విజిబుల్ పోలీసింగ్ విలేజ్ పోలీస్ అధికారి వ్యవస్థ పకడ్బందీగా అమలు చేస్తున్న జిల్లా పోలీస్ యంత్రాగాన్ని మంత్రి ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

**కార్పొరేటర్ శరత్ వికలాంగుడికి స్కూటీ బహుకరణ**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 15 :**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను నగరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించార. ఈ సందర్భంగా 50 వ డివిజన్లో యాక్సిడెంట్లో తన రెండు కాళ్లు కోల్పోయిన దావా నాగేశ్వరరావు తెలంగాణ ఉద్యమకారుడుకి స్కూటర్ని బహుకరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ మరియు నగర మేయర్ నీరజ కమ్మర్తపుమురళి గారు బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం కార్పొరేటర్ పైడిపల్లి సత్యం పాల్గొని స్కూటర్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరావు గారి జన్మదిన సందర్భంగా ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ గారిని అభినందించారు అదేవిధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో ఇంకా ప్రజలకి సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరుకున్నారు .ఈకార్యక్రమంలో 50 వ డీవిజన్ నాయకులు సురపునేని బాబురావు ,వల్లూరుపల్లి అజయ్, వీరయ్య, గంట భీమయ్య, పెరుమల్ల నరేష్, బీసీ సెల్ నాయకులు వేల్పుల రామకృష్ణ, మంది సాయి, 50 వ డివిజన్ యూత్ బానోత్ రఘు, ఇసాక్, సాయి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 21న పాసింగ్ అవుట్ పెరేడ్ వేడుక

**సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ నరేష్ కుమార్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 15:**
ఈనెల 21న ఖమ్మం పట్టణంలోని సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు పాసింగ్ అవుట్ పెరేడ్ వేడుక నిర్వహిస్తున్నామని సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 21న ఉదయం 8-30 గంటల నుంచి 11-35 గంటల వరకు పాసింగ్ అవుట్ పెరేడ్ వేడుక ఉంటుందని, ఇందులో భాగంగా 9 నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న 263 అభ్యర్థులు (2024 సివిల్ %ఴ% ఎఆర్) ఉన్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మల్టీజోన్ 1 ఇన్స్పెక్టర్ జనరల్ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పోలీసు అధికారులు, పాత్రికేయులు పాల్గొని విజయవంతం చేయాలని సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రేలకాయలపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా భగవాన్ బిర్సాముండా జయంతి వేడుకలు



**నీలగిరి వార్త కారేపల్లి మండలం నవంబర్ 15**
కారేపల్లి మండలం రేలకాయల పల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నంత పాఠశాలలో బిర్సాముండా 150 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు డిప్యూటీ వార్డెన్ బి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిర్సాముండా 1875 - 1900 కేవలం 25 సంవత్సరాలు మాత్రమే జీవించిన్నారు ఈ అతిపిన్నా కాలంలోనే ఎనలేని ఖ్యాతీని గడించిన్నారు బ్రిటిష్ నుండి పన్ను మాఫీ కోసం ఒక ఉద్యమాన్ని ప్రారంభించినారు 19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి ఝూర□ండ్ అటవీక ప్రాంతంలో ఉద్యమాలు చేశాడు ఈ పోరాటంలో 1900 సంవత్సరం జూన్ 9వ తేదీన రాంచి జైలులో తన తొలి శ్వాసను విడిచాడు అన్నారు ఈయన జీవితాన్ని మనం స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో గెలుపొందాఅన్నారు ఈయన గరవర్ధం రాచింలోని విమానాశ్రయానికి బిర్సా ముండా విమానాశ్రయంగా పేరు పెట్టరన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వర్లు జి వెంకన్న బి వెంకటేష్ డి బిక్షం జీ సక్రం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు